స్థాపితము 1926 రిజిస్టర్ నెం. ఎ.

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం.ఏ

సంపుటి 15 సంచిక 81 | హైదరాబాద్ | మంగళవారం | 27-3-1962 | 4 పేజీలు 7 నయాపైసలు

అగ్నిప్రమాదాలకు ముగ్గురి ఆహుతి

హైదరాబాద్, మార్చి 26

శ్రీకాకుళం జిల్లా అల్లీనగరం గ్రామంలో ఈనెల 25 న అగ్ని ప్రమాదం జరిగి ఒక స్త్రీ ఆమె 8 సంవత్సరాల కూతురు మంటలకు ఆహుతిఅయినారు. వీరిని మంటలనుండి తప్పించడానికి జరిగిన ప్రయత్నాలన్నీ విఫలమైనవి. రు. 2 వేల ఆస్తి నష్టం సంభవించింది. విశాఖపట్టణము జిల్లాలోని ఆక్కిరెడ్డిపల్లిలో 6 సంవత్సరాల బాలుడు 60 పూరిండ్లు ఈ నెల 29 న దహింపబడినవి. ఈ ప్రమాదంలో జరిగిన నష్టం రు. 4 వేలు.

కేరళలో ట్రాన్స్‌ఫార్మర్ల ఉత్పత్తి

టోకియో, మార్చి 26

పెద్ద సైజు ట్రాన్స్‌ఫార్మర్ల తయారీకై జపాన్ ప్రముఖ పారిశ్రామిక సంస్థ హిటాచీతో కేరళ రాష్ట్ర ప్రభుత్వం ఒక శాశ్వాలిక ఒప్పందాన్ని చేసుకున్నదని ఇక్కడ తెలుస్తున్నది.

కేరళలో ఈ ట్రాన్స్‌ఫార్మర్ల ఉత్పత్తికై రు. 108 మిలియన్‌లతో ఏర్పరచబడే సంస్థలో హిటాచీ పేర్లుగూడా ఉంటాయి.

అధిక ధరలు, అధిక పన్నులు, పరిపాలనలో అవినీతి

ఈ నెల 26, 27 తేదీలలో గాంధీభవన్‌లో సంగీత కచేరీని చేయనున్న ఆఫ్గన్ గాయకుల బృందం.

తమ సైనికులకు బదులుగా భారతీయుల పరటాయింపు

పోర్చుగీసు ప్రభుత్వ వాదాన్ని ఇండియా అంగీకరించబోదని శ్రీ నెహ్రూ

న్యూఢిల్లీ, మార్చి 26

మొజాంబిక్‌లోను, అంగోలాలోను ఉన్న భారతీయుల్ని పోర్చుగీసు ప్రభుత్వము పంపించి వేయాలని తలపోస్తున్నదని అందుకు భారత ప్రభుత్వము అంగీకరించదనీ నేడు రాజ్యసభలో ప్రధాని శ్రీ నెహ్రూ చెల్లడించారు.

గోవాలో ప్రస్తుతము నిర్బంధంలో ఉన్న పోర్చుగీసు సైనికుల్ని పరటాయింతడానికి మోజాంబిక్, అంగోలాల్లోని భారతీయుల్ని పంపించి వేయడానికి ఎట్టి సంబంధమూ ఉండజాలదని ఆయన అన్నారు. ఈ రెండు వ్యవహారాలూ వేర్వేరు విషయాలన్నారు. పోర్చుగీసు సైనికుల్ని పంపించి వేస్తున్నాం కాబట్టి భారతీయుల్ని పరటాయిస్తామని పోర్చుగల్ ప్రభుత్వము అంటే భారతప్రభుత్వము ఒప్పుకోదని శ్రీ నెహ్రూ తెలిపారు.

అంతకుమునుపు ఒక ప్రశ్నకు ఉప మంత్రిగా శ్రీమతి లక్ష్మీమీనన్ జవాబిస్తూ యిప్పటివరకూ గోవాలో నిర్బంధింపబడిఉన్న 42,8మంది పోర్చుగీసు అధికారుల కొరకు 40 మంది అవధికారి పోర్చుగీసుల కొరకు 22లక్షలు భారతప్రభుత్వంఖర్చుచేసిందన్నారు.

పోర్చుగీసు వారు భారతీయుల్ని పంపించివేస్తామని తెలుపగా అందుకు అంగీకరించలేమనీ ఇరు పక్షాలు వేర్వేరనీ జవాబు పంపబడినట్లు ప్రధాని తెలిపారు. పోర్చుగీసు కాలనీలనుండి వచ్చే భారతీయుల కోసము ఏమైనా పునరావాస సౌకర్యాలు కల్పిస్తారా అన్న ప్రశ్న కాయన వారు రావాలని భారత ప్రభుత్వము కోరడములేదని ఎవరయినా ఇష్టము లేకపోతే వ్యక్తిగత నిర్ణయము ప్రకారము రావచ్చునని ప్రస్తావించారు.

గోవాలోని పోర్చుగీసు నిర్బంధితుల్ని త్వరలో పోర్చుగీసు ప్రభుత్వం కొనిపోకపోతే వారిని గోవా వెలుపల ఇతర స్థలాలకు పంపించాల్సి ఉంటుందని ప్రధాని అన్నారు. ఈ ఉపకేంద్రాల కయ్యే ఖర్చును అంతర్జాతీయ చట్టము ప్రకారము పోర్చుగల్ మరియు ఇండియా భరించవలసి వస్తుందా అన్నప్రశ్న కాయన అటువంటి అవకాశము ఉన్నట్లు తాను గుర్తించలేదన్నారు.

నాగా విప్లవకారుల దాడి సంఘటన

అస్సాంలోని ఉత్తర కాచార్ జిల్లాలోని హాఫ్లాంగ్ సమీప గ్రామముపై సాయుధ నాగావిప్లవకారులు జరిపిన సంఘటన కేవలము వేరమేనని అందిపోట్ల వ్యవహారములో వలెనే యీ విషయములోనట్లు కూడా వ్యవహరించాలని లోకసభలో శ్రీ నెహ్రూ జవాబిచ్చారు. ఈ సంఘటనకు నాగా నాయకులు బాధ్యులని తాను భావించడం లేదని ప్రధాని ప్రస్తావించారు.

పాకిస్తాన్‌చే ఆకాశ పరిధి ఉల్లంఘన

గత డిసెంబరు 11 న రణబీర్ సింగ్‌పురా వద్ద భారతాకాశ పరిధిని పాకిస్తాని విమానం ఉల్లంఘించిన సంఘటనపై కాశ్మీర్‌లోని సమితి సైనిక పరిశీలకులకు భారతదేశం ఫిర్యాదుచేసిందనీ యింకా దాని దర్యాప్తు వివరాలు అందలేదనీ నేడు లోకసభలో ఒక ప్రశ్నకు రక్షణమంత్రి శ్రీ కృష్ణమీనన్ జవాబిచ్చారు.

డిసెంబరు 11 న సైల్‌కోట నుండి ఒక జెట్ విమానం జమ్మూవైపు భారతాకాశపరిధిలోకి చొచ్చుకు వచ్చింది. అది అమెరికా సప్లయిచేసిన విమానమా అన్న ప్రశ్నకాయన కాదు గుర్తులు గమనించలేదుగానిఅది ఫైటర్ విమానమని గుర్తించామన్నారు.

మూడేండ్లక్రితంపాకిస్తాన్ ప్రభుత్వం ఒక భారత విమానాన్ని ఇదేపరిస్థితిలో కూల్చిఉన్నప్పుడు ఇండియా ఈ పాకిస్తాన్ విమానాన్ని ఎందుకు కూల్చలేదని పలువురు ప్రశ్నించారు. శాంతి మయంలో ఏదో కొద్దిపాటి వ్యవహారానికి అలాకూల్చడం సాగరక దేశాల అక్షణంశాదనిశ్రీమీనన్ జవాబిచ్చారు. సమితి సైనిక పరిశీలకు ఫిర్యాదులకు చేశాం. ఆకాశపరిధి ఉల్లంఘన జరుగలేదని వారే అంటే తీరిపోతుంది. లేదా ఉల్లంఘన జరిగినదంటే ఆతరువాత ఏమయ్యేది తెలియదు. విచారణ సాగాలి అని శ్రీ మీనన్ అన్నారు.

ఇటాలియన్ కంపెనీతో చేసుకున్న ఒప్పందం

స్టేట్స్‌మన్ పత్రిక ప్రకటించడంపై ప్రివిలేజ్ తీర్మాన ప్రతిపాదన

న్యూఢిల్లీ, మార్చి 26

పార్లమెంటులో ప్రభుత్వం వెల్లడిచేయ నిరాకరించినట్టిఇటాలియన్ నూనె కంపెనీతో చేసుకున్న ఒప్పందం వివరాల ఢిల్లీ స్టేట్స్‌మన్ పత్రిక ప్రకటించడం తీవ్ర ఆక్షేపణకరమైన చర్యగా లోకసభ స్పీకర్ తీసుకున్నారు.

స్టేట్స్‌మన్ పత్రికలో ఈవివరాలు ప్రకటింపబడటంపై ఒక వాయిదా తీర్మానం ఒక ప్రివిలేజ్ ప్రతిపాదనగేడు లోక సభలో ప్రవేశపెట్టబడినవి. రేపు ప్రివిలేజ్‌ప్రతిపాదనను చర్చిస్తానన్నారు స్పీకర్.

తొలుత గనులు ఇంధన తైలాల శాఖ మంత్రి కెడి మాలవీయ ప్రస్తుతం ఇటలీలో ఉన్న భారత ప్రభుత్వ అధికారులు ఈఒప్పందంవివరాల సిద్ధం చేసారిలేదీ తమకు సమాచారంఅందలేదని స్టేట్స్‌మన్ యొక్క షిల్లాంగ్ విలేకరిఈవివరాలఎలాసంపాదించాడో తెలియదని చెప్పారు.

వాయిదా తీర్మానాన్ని పి.జి.జేకే (గణతంత్ర పరిషత్తు) ప్రివిలేజ్ ప్రతిపాదనమ హేంకారావు ప్రవేశపెట్టారు.

ఆర్థిక బిల్లుకు లోకసభ ఆమోదం

న్యూఢిల్లీ, మార్చి 26

1962-63 సంవత్సరానికి ప్రస్తుత స్థాయిలోనే ఆదాయం పన్నును సూపర్ టాక్సును కొనసాగించడంతోపాటు ఇతర ఖర్చులకు అనుమతించే ఆర్థిక బిల్లును 90నిముషాల చర్చఅనంతరం నేడు లోకసభ ఆమోదించింది.

చర్చకు సమాధానమిస్తూ ఆర్థిక మంత్రి మురార్జీ దేశాయి ప్రభుత్వం తన సోషలిస్టు విధానాన్ని మార్చుకోబోదని అన్నారు.

కుటుంబ నియంత్రణ కార్యక్రమం విస్తరణ

కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ వార్షిక నివేదిక

న్యూఢిల్లీ, మార్చి 26

తృతీయ ప్రణాళికాకాలంలో జనవాల సంఖ్యను సాధ్యమైనంత త్వరలో తగ్గించడానికి వీలుగా కుటుంబ నియంత్రణ కార్యక్రమం అమలు జరుగుతుందని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ 1961-62 వ సంవత్సరపు వార్షిక నివేదికలో తెలియచేయబడింది. కుటుంబ నియంత్రణ సహాయ కార్యక్రమం విద్యా, శిక్షణ పరిశోధనా సౌకర్యాలు కల్పించడానికి వీలుగాఆకార్యక్రమం అభివృద్ధి చేయబడుతుందని కూడా ఆనివేదికలో పేర్కొన్నారు.

కుటుంబ నియంత్రణ కార్యక్రమ విస్తరణకు ఆమోదించిన ముఖ్య పథకాల ప్రతిపాదనలలో కొన్ని యీ క్రింద పేర్కొనబడ్డాయి:

1. కొన్ని ఎంచుకున్న గ్రామాలలో గర్భనిరోధక సాధనాలపంపిణీకి నెలకు రు.10లు గౌరవవేతనంపై స్త్రీ పురుష డిపో దార్లను నియమించడానికి నమూనా పథకం.

2. గర్భనిరోధక సాధనాలను పంపిణీ చేయడానికీ, కుటుంబ నియంత్రణగురించి ప్రజలకు తెలియజెప్పడానికి నెలకు రు 10లు గౌరవ వేతనముపై డాయాలకు శిక్షణ ఇచ్చి నియమించడానికి నమూనా ప్రాజెక్టు.

3. ప్రతి ప్రాథమిక ఆరోగ్యకేంద్రములోనూ, వాటి మూడుఉపకేంద్రాలలోనూ కుటుంబనియంత్రణ కేంద్రాలను నెలకొల్పడం.

4. నగర కుటుంబ నియంత్రణ కేంద్రాల స్థాపన. ప్రతి జిల్లాలోనూ సంచార కుటుంబనియంత్రణ కేంద్రాల స్థాపన.

5. జిల్లా తాలూకా ఆస్పత్రులలో గర్భనిరోధక శస్త్రచికిత్సలకు సౌకర్యాలు కల్పించేనిమిత్తం రాష్ట్ర ప్రభుత్వాలకు నూటికి నూరువంతులు ఆర్థిక సహాయం ఇవ్వగలరని తెలియజేయబడింది. వైద్య బోధనా సంస్థలలోని నిర్బంధికి అనిధమైన శిక్షణ ఇవ్వడానికికూడా ఆ సహాయం వినియోగించుకోవచ్చు.

6. కేంద్ర ఆరోగ్యశాఖ డైరెక్టరు జనరలు కార్యాలయంలో కుటుంబ నియంత్రణ పరిశోధనాకేంద్రం స్థాపనకు మంజూరు లభించింది.

1961 అక్టోబరు వరకూ 4167 కేంద్రాలలో కుటుంబ నియంత్రణ చికిత్సా సౌకర్యాలు కల్పించారు. 24,800 మందికి (18,184 మంది పురుషులకూ, 6616 మంది స్త్రీలకూ) గర్భ నిరోధక శస్త్ర చికిత్సలు జరిగాయి. 451 కుటుంబ నియంత్రణ పునశ్చరణ శిబిరాలు మంజూరు చేశారు. కుటుంబ నియంత్రణకృషిలో 1956 నుంచి 4118 మందికి శిక్షణ ఇచ్చారు.

గర్భనిరోధక సాధనాలను కుటుంబ నియంత్రణనికిత్సా కేంద్రాల సలహాతో వాడితే నూటికి 80 వంతులు గర్భాలను రాకుండా నిలుపు చేయవచ్చునని ఢిల్లీలోని జనాభాశాస్త్రవహారాల కేంద్రం జరిపిన పరిశీలనల బట్టి తెలుచున్నది. ఈవిషయంలో ఇంతవరకూ జరిగిన అభివృద్ధి సంతృప్తికరంగానే వున్నది. అయితే ఇది సరిపోదు.

ఆరోగ్య ప్రణాళికలు

తృతీయ పంచవర్ష ప్రణాళికలో ఆరోగ్య కార్యక్రమాలకు రు. 341,80 కోట్లు కేటాయించబడ్డాయి. [illegible] తుత్తములో రు.45కోట్లు కేంద్ర ఆరోగ్య ప్రణాళికలోనూ (19.50 కోట్లు. కేవలము కేంద్ర కార్యక్రమాలకూ రు.26 50 కోట్లు కేంద్రఅధ్వర్యంక్రింద జరిగే కార్యక్రమాలకూ కేటాయించారు. మిగిలిన 298,80కోట్లు రాష్ట్ర ప్రణాళికలలో ఈ క్రిందివాటికి కేటాయించారు. ఆస్పత్రులు, డిస్పెన్సరీలు-రు.41.52 కోట్లు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు-రు.16.68 కోట్లు. వైద్య

(చివర పేజీ చూడుడు)

చందూలాల్ బారాదరిలో పారిశ్రామిక వాడ

మూడు నెలలలో నెలకొల్పబడుతుందని లఘు పరిశ్రమల మంత్రి ప్రకటన

హైదరాబాద్, మార్చి 26

హైదరాబాదులో నిరుద్యోగ సమస్యను నిర్మూలించుటకై మూడు మాసాలలోగా చందూలాల్ బారాదరి ప్రాంతంలో పారిశ్రామిక వాడనొక దానిని కొత్తగా నెలకొల్పటం జరుగుతుందని నిన్నరాత్రి జరిగిన ఒక బహిరంగసభలో రాష్ట్ర లఘు పరిశ్రమలమంత్రి డా॥ ఎం. ఎస్. లక్ష్మీనరసయ్య వెల్లడించారు. సభకు శ్రీ కె. నరసింగరావు ఎం.ఎల్.ఏ. అధ్యక్షత వహించారు. శ్రీ కె. ఎం. ఖాన్ అతిథులకు స్వాగతం చెప్పారు.

కొత్తగా నెలకొల్పతలచిన ఈపారిశ్రామికవాడలో నిరుద్యోగంతో బాధపడేవారి సంఖ్యలో 80 శాతానికి ఉపాధికల్పించడానికి వీలేర్పడగలదని ప్రస్తుతం పాతబస్తీలో నిర్వహించబడుతున్న పారిశ్రామికవాడను విస్తృతం చేసే ప్రతిపాదనలు ప్రభుత్వ పరిశీలనలో వున్నాయని ఆయన తెలియచేస్తూ నగరంలోని మహిళలు కబుర్లు చెప్పుకొనుటకు తమ విరామకాలాన్ని వృథాచేయకుండా దానిని కుటీర పరిశ్రమలలో కృషిచేయడానికై వినియోగించవలసిందని హితవుచెప్పారు.

రాష్ట్రసమాచారం వ్యాయశాఖల స్టేట్ మంత్రి శ్రీ పి.వి. నరసింహారావు ప్రజలలో కులవర్గతత్వాలతో కూడిన సంకుచిత భావాలను తొలగించుటకై ఆర్థికాభ్యున్నతి కక్కరకు వచ్చే పథకాలను అమలు జరుపవలసిన ఆవశ్యకతకలదన్న అభిప్రాయాన్ని సభలో వ్యక్తంచేశారు. జీవితానికి కావలసిన కనీస అవసరాలను తీర్చుకోలేనిస్థితిలో వున్న ప్రజల నెవరైనా ఇప్పుడుప్రజాస్వామ్యంకావాలా లేకడబ్బుకావాలా అని ప్రశ్నిస్తే పరిస్థితులదృష్ట్యావారు డబ్బునే కోరుకొనేస్థితిలో వున్నారని ఆయన అన్నారు. జనరల్ ఎన్నికల్లో సంస్థకు ఘన విజయాన్ని చేకూర్చిన కాంగ్రెస్ కార్యకర్తలు తమకాలాన్ని విశ్రాంతికి వినియోగించుకోకుండా ప్రభుత్వానికి ప్రజలకు మధ్య సన్నిహిత సంబంధాలను పెంపొందించేసారథులుగా వ్యవహరించాలని కాంగ్రెసు సేవకులకు శ్రీ పి. వి. నరసింహారావు విజ్ఞప్తి చేశారు.

రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ శ్రీ బి.వి. సుబ్బారెడ్డి తాను సభాపతి పదవిని స్వీకరించిన తర్వాత బహిరంగ సభలో మాట్లాడట మిదే ప్రథమమని తాను హైదరాబాదులో యే పార్టీకి చెందని వ్యక్తిగా ఈవాటి సభలో పభికులను కలుసుకో కలుగుతున్నందుకు ఆనందిస్తున్నామని అన్నారు. కీర్తిశేషులు శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు పంతులుగారి ఆదుగుజాడలలో శాసన సభాధిపత్యాన్ని నిర్వహించగలమని తెలుగు, ఉర్దూభాషల ఉన్నతికై కృషి చేయగలమని స్పీకర్ శ్రీ సుబ్బారెడ్డి ఉద్ఘాటించారు.

రాష్ట్ర పబ్లిక్ వర్క్సు శాఖమంత్రి జనాబ్ మీర్ అహ్మద్ అలీఖాన్ నగరంలో విషమ సమస్యగా రూపొందికలవరపెడుతున్న నిరుద్యోగసమస్యను వివరించారు.

ప్రజలను వేధించే ఈ ప్రధాన సమస్యల పరిష్కారావశ్యకత

రాష్ట్రతాత్కాలిక బడ్జెటుపై చర్చసందర్భంగా శాసనసభలో అభ్యర్థన

హైదరాబాద్, మార్చి 26

పెద్దపెట్టున అవినీతి లంచగొండితనానికి తావిస్తున్న మద్యనిషేధాన్ని తొలగించి వేయాలని నేడు శాసనసభలో ప్రజాపార్టీ నాయకుడు శ్రీ తెన్నేటి విశ్వనాథం కోరాడు.

రాష్ట్రప్రభుత్వ తాత్కాలిక బడ్జెటుపై నేడు ప్రారంభమైన చర్చలో పాల్గొంటూ శ్రీ విశ్వనాథం మద్య నిషేధం వల్ల దొంగ సారా ఉత్పత్తి కుటీర పరిశ్రమలా తీవ్రంగా పెరిగిపోయిందన్నారు.

కొందరు మంత్రులతోసహా ప్రముఖ కాంగ్రెసువాదులు మద్యనిషేధం విఫలమైందని మాటల సందర్భంగా అంగీకరించడం జరిగిందని మద్యనిషేధాన్ని ఎత్తివేయాలనేఅభిప్రాయాన్ని వారు కల్గిఉన్న పార్టీవిధానాన్ని అనుసరించి దాని కొనసాగింపును బలపరుస్తున్నారని ఇట్టి ద్వంద్వ విధానం మంచిదికాదని వీరు అన్నారు.

అధికార పక్ష సభ్యులకు ఓటింగ్ స్వేచ్ఛ ఇవ్వబడిన ఈసమస్యపై వారు తమఅభిప్రాయాన్ని బలపరచగలరన్న విశ్వాసం తమకు గలదన్న శ్రీ విశ్వనాథం గ్రామస్థాయి వరకు అధికారులలో కేంద్రీకృతమై ఉన్న అధికారం ప్రభుత్వ శాఖలలో పైస్థాయి మందకొడిగా నడవడం అవినీతికి అవకాశమిస్తున్నాయని అన్నారు ప్రజాపార్టీ నాయకులు.

"పరిపాలనలో రాజకీయ వాదుల జోక్యం ఎక్కువైంది. పరిపాలనలో తగు మార్పుల తెచ్చి రాజీయితీ నిష్పాక్షికతను పెంచినపక్షంలో ప్రజాస్వామ్యంపై ప్రజలవిశ్వాసం తగ్గిపోతుంది" అని వాదించారు.

ప్రతిపక్షాల సభ్యులు కొందరు వీరి వాదనను సమర్థించారు.

చెల్లించగల స్తోమత ఉన్నవారిపైనే కొత్త పన్నుల వేయాలని చిన్న నీటి వనరుల అభివృద్ధి పరచాలని ఈరోజు చర్చలో పాల్గొన్న సభ్యులు కోరారు. ఆయా నియోజకవర్గాలకు సంబంధించిన స్థానిక సమస్యల ప్రస్తావించారు.

నేడు చర్చను ప్రారంభించిన శ్రీ కృష్ణ (కమ్యూ) ప్రభుత్వం తనఉద్యోగులఇబ్బందుల తొలగించాలని అప్పుడే పరిపాలనలో సమర్థత పెరుగుతుందన్నారు.

పి. రాజగోపాలనాయుడు (స్వతం) ప్రభుత్వ ఆర్థిక విధానాల మార్పులవలసిన అవసరం ఉన్నదన్నారు. ద్రవ్యోల్బణం మధ్యతరగతి క్రిందితరగతులవారి ఇబ్బందుల పెంచివేసిందని అపార ధాన్యాలు ఇతర వినియోగ సరుకుల ధరలు తగ్గించబడనిది ప్రజల బాధలు తగ్గనేరవని అన్నారు. సమాజాభివృద్ధిపనులు గూడా సక్రమంగా జరుగడం లేదని ఇందుకై ప్రత్యేకించే డబ్బులో పగంకన్నా ఎక్కువ నిబ్బంది పైనే ఖర్చు చేయబడుతున్నదని అన్నారు.

టి. బాలకృష్ణయ్య (కాంగ్రెసు) సత్యవీడు శాలూకాను ప్రభుత్వము అభివృద్ధి పరచాలని కోరారు.

ఎన్. జగన్నాథం (స్వ) ఇప్పటికే రైతులు పన్నుల భారాన్ని భరించలేకుండా ఉన్నారని ఇతరాలకొత్త పన్నులు వేయవద్దని కోరారు.

బి. ధర్మభిక్షం (కమ్యూ) కాసవాన్ని ఆమోదించినంతమాత్రాన మద్యనిషేధం విజయవంతంకాబోదని ప్రజల జాగరితం చేయడం శాసనాలు చేయడంకన్నా వ్రతిశాసనాని చెప్పారు. తెలంగాణాకుగూడామద్యనిషేధాన్ని విస్తరించదలవడం వల్ల ప్రభుత్వ ఆదాయం తగ్గడమేగాక నిరుద్యోగం పెరిగి తీవ్రమయినపరిస్థితిఏర్పడగలదన్నారు

పి. సుబ్బయ్య(కమ్యూ) బడ్జెటులో పెక్కులోపాలున్నాయని ఉత్పత్తికి సంబంధించని పద్దులపైన ఖర్చు ఎక్కువ చేయబడుతున్నదని జామ నివారణకు తగినంత మొత్తం కేటాయింపబడలేదని విమర్శించారు.

రేపు గూడా చర్చకొనసాగగలదు.

కేంద్రోద్యోగుల కరువు భత్యం

న్యూఢిల్లీ, మార్చి 26

కొద్దిపేతంగల కేంద్రప్రభుత్వోద్యోగులకు ఇటీవల జీవన వ్యయప్రమాణం పెరిగినందున కరువు భత్యాన్ని హెచ్చించేందుకు భారత ప్రభుత్వం ఆలోచిస్తున్నది.

ఒకటి రెండురోజుల్లో ప్రభుత్వ నిర్ణయ వెల్లడి జరగలదు.

బోధన్ ఉపఎన్నిక, తేదీలు

హైదరాబాదు, మార్చి 26

బోధన్ నియోజకవర్గము నుండి రాష్ట్ర శాసన సభకు జరగనున్నఉప ఎన్నికకై ఈ దిగువ కార్యక్రమం నిర్ణయించబడింది:- నామినేషన్‌లకుఆఖరు తేది 2 ఏప్రిల్ 1962 నామినేషన్ల పరిశీలన 7 ఏప్రిల్ అభ్యర్థుల ఉపసంహరణ 29 ఏప్రిల్ పోలింగ్ 2 మే 1962.

కొత్తగూడెంలో పరిస్థితి

బొగ్గుగనులలో పని స్తంభన

హైదరాబాద్, మార్చి 26

కొత్తగూడెం బొగ్గుగని కార్మికుల మధ్య ఇటీవల జరిగిన ఘర్షణల సందర్భంగా 18 మంది అరెస్టు చేయబడినారు. నేడు గూడా కొత్తగూడెం గనులలో పనిజరుగలేదు స్థానిక కార్మికులు రాష్ట్రం నలుమూలల నుండి కేంద్రీకరించబడిన కార్మికులను వారి ప్రాంతాలకు పంపించి వేయాలని కోరుతున్నారు.

ప్రజా సంక్షేమాన్ని ఎంతవరకు సాధించాం?

విచారణకు కమీషన్‌ను వేయాలని మండలిలో సూచన

హైదరాబాద్, మార్చి 26

ప్రజల సంక్షేమానికి రాజ్యాంగం ఎంతవరకు తోడ్పడిందో పరిశీలించడానికి రాష్ట్రపతిగానిలేక కేంద్రప్రభుత్వంగాని ఒక కమిషన్‌ను వేయాలని నేడు రాష్ట్ర శాసన మండలిలో కాంగ్రెస్ సభ్యుడు కె రఘోత్తమరెడ్డి సూచన చేశారు.

రాష్ట్రతాత్కాలికబడ్జెటుపైచర్చలో పాల్గొంటూ శ్రీరఘోత్తమరెడ్డి ఇట్టి కమిషన్‌ను వేయవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరాలన్నారు.

ప్రజలకు అభివృద్ధిసాధించుకోవడానికి లభించిన అవకాశాలు ఎట్టివో పరిశీలించాలన్నారు. ఈ జనరల్ ఎన్నికలలో పోటీచేసిన ఒక్కొక్క అభ్యర్థి నిర్ణయించబడిన పరిమితులకన్నా ఎక్కువగానే డబ్బు ఖర్చు పెట్టారని ఇది ప్రమాదకరమైన చిహ్నమని ఎన్నికల వ్యయాన్ని తగ్గించడం ఎలాసాధ్యమో విచారించుటకు అభివృద్ధి కమిటీని ఒకటి వేయాలని శ్రీ రెడ్డిసూచించారు.

శాసనమండలిలో ప్రతిపక్ష ఉపనాయకుడు శ్రీ కె. వెంకయ్య బడ్జెటుపై చర్చను ప్రారంభించారు. ప్రజలకు లాభం లేని విధంగా ప్రభుత్వ వ్యయం పెరుగుతున్నదని రెడ్ చేపి జాన్ని నిర్మూలించాలని పరిపాలనా వ్యవస్థలో సంస్కరణల తేవాలని కొత్త పన్నుల వేసేందులు పూనుకు చర్యల అవలంబించాలని అన్నారు. మద్యనిషేధాన్ని రద్దుచేయాలని కోరారు.

జి. బ్రహ్మయ్య (కాం) మద్యనిషేధాన్ని ప్రభుత్వం విజయవంతంగా అమలు జరిపేందుకు ప్రతిపక్షాలు తోడ్పడాలన్నారు.

పి. శ్రీరామమూర్తి జి. వి శేషశాస్త్రి ప్రభుత్వోపాధ్యాయులజీతాలనిబంధనల సవరించాలని కోరారు. ఉపాధ్యాయ నియోజకవర్గంనుండి కౌన్సిల్‌కు పోటీ చేయదలచే ఉపాధ్యాయులు తమ పదవులకు రాజీనామా ఇవ్వాల్సిన అవసరం లేకుండా చేయాలన్నారు వి పి. రామచారి శ్రీమతి ఎమ్. సూర్యావతి ఎమ్. వి. కృష్ణారెడ్డి నేటి చర్చలో పాల్గొన్నారు.

రు. 513 లక్షల సప్లిమెంటరీడిమాండ్లు

రాష్ట్ర శాసనసభలో ప్లానింగ్ మంత్రి డాక్టర్ చెన్నారెడ్డి ప్రతిపాదన

హైదరాబాదు, మార్చి 26

నేడు రాష్ట్ర శాసనసభలో 1961-62 సంవత్సరానికై రు. 51896400 మేరకు సప్లిమెంటరీడిమాండ్లను ఆర్థికమంత్రి పజాన ప్లానింగ్ మంత్రి డాక్టర్ చెన్నారెడ్డి ప్రతిపాదించారు.

ఈ సప్లిమెంటరీ పద్దులలో పెద్దది బహుళ ప్రయోజనకరమైన నదీ స్కీములకుసంబంధించినది. ఇది రు.11516 వేల ఖర్చుతోకూడుకున్నది మిగతావి సివిల్ వర్క్సు పెట్టుబడి ఖర్చులు రు 657500సివిల్ వర్క్సు రు 5825700 ఇరిగేషన్ రు. 5808800 జిల్లా పరిపాలన చిల్లర పద్దులు రు. 4949200 అప్పులు అడ్వాన్సులు రు. 8487000 ప్రజారోగ్యం రు. 8269000.

1956-57 మరియు 1957-58 సంవత్సరాలలో జరిగిన అధికవ్యయానికై రు. 251842858 మేరకు ప్లానింగు మంత్రి డిమాండ్ల ప్రతిపాదించారు.

1962 లో జరిగిన జనరల్ ఎన్నికలకై పోలీస్ బందోబస్తుకు జరిగిన ఖర్చు రు. 1430600 గూడా ఈ పద్దులలో ఉన్నవి. ఈ పద్దులలోనే జీవుకార్డు ఖరీదుకై అత్యవసర నిధినుండి మంజూరు చేయబడిన రు.4 లక్షలుచేరి ఉన్నాయి.

నదీ స్కీముల పద్దులలో రు.11516 వేలు సాగార్జునసాగర్‌కై ఉద్దేశింపబడినది. తక్కువ ఆదాయ వర్గాల గృహనివసతి స్కీములలో పూర్తిచేయబడవలసిన వానికై రు. 16వేలు 2వందలుఈసప్లిమెంటరీపద్దులలోచేర్చబడ్డవి.

సెంట్రల్ రైల్వే కొత్త టైం టేబుల్ విశేషాలు

బొంబాయి, మార్చి 26

వచ్చేనెల 1వ తేదీనుంచి తన ప్రాంతంలో అమలులోకి వచ్చేకొత్త రైల్వే టైంటేబుళ్ళను రైళ్ళ రాకపోకల గమనాన్ని యీ క్రింది విధముగా మార్పులు (చేర్పులు కూర్పులతో) చేస్తూ సెంట్రల్ రైల్వే అధికారులు విడుదలచేశారు

బొంబాయి-పూనానగరాల మధ్య పయనించే "దక్కన్ క్వీన్" రాకపోకల గమనపు వేళలకుమూడుగంటలుతగ్గించబడుతుంది. (బొంబాయి - ఢిల్లీ) నెం. 5 డౌన్ పంజాబు మెయిల్ నడిచే వేగపు శాలాన్ని 15 నిలు అధికము చేయబడుతుంది. నెం. 12 అప్ మద్రాసు - బొంబాయి ఎక్స్‌ప్రెస్ బొంబాయికి యిప్పటికన్నా 10 నిమిషాలు ముందుగా చేరుతుంది. నెం.80 అప్ హజారా-బొంబాయి ఎక్స్‌ప్రెస్ నాగపూర్ నుంచి యిప్పటికన్నా 5 నిమిషాలు ఆలస్యముగా బయలుదేరి యిప్పటివరకు మామూలుగా వస్తున్న వేళలనే బొంబాయికి ఇకముందు కూడా చేరుకొంటుంది.

కొత్త టైంటేబిళ్ళలో జంక్షన్ స్టేషన్లకు చేరే పాసింజరు రైళ్ళ రాకపోక వేళలను పేర్కొనటము జరిగింది. 12 అప్ మద్రాసు-బొంబాయి ఎక్స్‌ప్రెస్, 829 డౌన్ సికిందరాబాదు-వాడీ ప్యాసింజరు 884 అప్ సికిందరాబాదు - రాయచూరు ప్యాసింజరు వాడికి చేరు 828 వాడీ ప్యాసింజరు 402 అప్ మన్మాడు - పూనా ప్యాసింజరు పూనాకుచేరు 826 అప్ పూనా బొంబాయి ప్యాసింజరు, 880 అప్ సికిందరాబాదు- పూనా ప్యాసింజరు పూనాకుచేరు 810 పూనా-బొంబాయి జనశాఖ్సుప్రెస్ రాకపోకల వేళలు కొత్త టైంటేబిల్స్‌లో చేర్చబడ్డాయి. 888 నెం. డౌన్ రాయచూరు-సికిందరాబాదు ప్యాసింజరు, 91 నెం. అప్ దక్షిణ రైల్వే రైళ్ళకు కనెక్షన్ రైళ్ళు యేర్పాటు చేయబడుతాయి. ప్రజల కోర్కెలదృష్ట్యా 885 డౌన్ 883అప్‌లకుచెందిన కాజీపేట- వార్ధా ప్యాసింజరురైళ్ళఆగమ్యస్థానాలతేదాలను సవరించి సౌకర్యము విస్తృతం చేయబడింది. వార్ధా-బల్లార్షా సెక్షన్ల మధ్య నడిచే రైళ్ళకు వార్ధా లో మెయిన్‌లైన్ రైళ్ళకు కనెక్షన్ రైలు సౌకర్యము కల్పించబడుతుంది.

లావోస్ ప్రతిష్టంభన పరిష్కారానికి మరోసారి ప్రయత్నం

వియన్‌టైన్, మార్చి 26

లావోస్‌లో మిశ్రమ మంత్రివర్గ నిర్మాణాన్ని గురించిన చర్చలనిమిత్తం వియన్‌టైన్‌కు రావలసిందిగా తటస్థ వాద మాజీ ప్రధాని ప్రిన్స్ సౌవన్న ఫౌమాకు దక్షిణవత్న ప్రస్తుత ప్రధాని ప్రిన్స్‌బోన్ అహ్వానం పంపారు.

అమెరికా స్టేట్ శాఖ అసిస్టెంట్ సెక్రటరీ ఆవారెల్ హారిమన్ లావోస్ ప్రభుత్వ నాయకులతో మూడు గంటలు చర్చలుజరిపి బయలుదేరివెళ్ళిన అనంతరం మరోగంటకు యీ ఆహ్వానాన్ని గురించిన ప్రకటన వెల్వడింది.

అమెరికా ప్రతినిధి హారిమన్ లావోస్ ప్రభుత్వనాయకులతో సంప్రదింపులు జరిపిన అనంతరం విలేఖరులతో మాట్లాడుతూ తటస్థ వాదులు, వామపక్షీయులతో వైరచర్చలు తిరిగి ప్రారంభమయితే ప్రభుత్వ పక్షమువారే కారణమౌతారని చెప్పానన్నాడు, మిశ్రమ మంత్రివర్గములో రక్షణ శాఖ, హోంశాఖ మున్నగు ప్రధాన శాఖలు దక్షిణ పక్షంవారుగాని వామపక్షంవారుగాని నిర్వహించరాదని తాను డిప్యూటి ప్రధాని జనరల్ ఫోమీ నౌసవాంగ్‌కు స్పష్టపరిచానని హారిమన్ చెప్పాడు.

లావోస్ తాత్కాలిక విదేశాంగ మంత్రి సిసోక్ నతంపానక్ అంతకు ముందు విలేఖరులతో ముచ్చటిస్తూ ప్రభుత్వనాయకులతో హారిమన్ జరిపిన చర్చలు విఫలమైనాయని ప్రకటించాడు. ప్రిన్స్ సౌవన్న ఫౌమాకు రక్షణ హోంశాఖలివ్వడానికి ప్రభుత్వ పక్షనాయకులు అంగీకరించలేదట.

మూడో ప్రణాళికలో చిన్నకారు ఉత్పత్తి

కేంద్ర మంత్రి పాటి వివరణ

రాంచి, మార్చి 26

మూడో పంచవర్ష ప్రణాళికా కాలంలోనే చిన్నకారు ఉత్పత్తిస్థానాలు స్థాపన పథకానికి మంజూరీ లభించగలదని కేంద్ర పరిశ్రమలమంత్రి శ్రీమనూభాయిషా నిన్న విలేఖరులతో అన్నారు. పథకం ఆమోదింపబడిన పిమ్మట ఆ ప్లాంటును ఎక్కడ స్థాపించేది నిర్ణయించడమవుతుందన్నారు.

పారిశ్రామిక రంగంలో రాంచీ ఒక కీలకస్థానం ఆక్రమించగలదని హతియా శిక్షార్లలో ఫారీయం క్రాలకర్మాగారం ఫౌండ్రీఫోర్జు ప్లాంటులు ఏర్పాటు కానున్నట్లు ఆయన తెలిపారు.

స్థిర సం॥ ఫాల్గున బ॥ పంచమి రా 10 12 జ్యేష్ఠ పూర్తి ప 12-2 మొ: 1-41 వరకు (శార్వరి నామ సంవత్సరం: 6.1.1884)
27-3-1962 మంగళవారము

"వినుమూర్ణనాభి తంతువు జనియింపఁగఁ జేసినట్లు సత్త్వము గుణ సంజనకం బగు నది పురుషుఁడు గనుట యుదాసీనతన వికారము గలదే."

— భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్. నెం. 35280

27 మార్చి 1962

మంగళవారము

కృష్ణదేవరాయాంధ్ర భాషానిలయం-వజ్రోత్సవాలు

అరువది సంవత్సరాల క్రిందట స్థాపించబడి దినదినాభివృద్ధినొందుచున్న కృష్ణదేవరాయాంధ్రభాషానిలయంవజ్రోత్సవాలు మూడు రోజులపాటు జరిగి ముగిసినవి. మూడురోజుల వజ్రోత్సవ కార్యక్రమాలయందు తెలుగు దేశములోని వివిధ రచయితలు, కవులు, సాహిత్య వేత్తలు పాల్గొనినారు. సాహిత్య ఉపన్యాసాలు, కవిసమ్మేళనము యిత్యాది కార్యక్రమాలతోపాటుగ సాంస్కృతిక ప్రదర్శనలు గూడ జరిగినవి. కృష్ణదేవరాయాంధ్ర భాషానిలయానికి అరువది సంవత్సరాలు నిండి వజ్రోత్సవాలు జరుగుట ముదావహమైన విషయము. కృష్ణదేవరాయాంధ్ర భాషానిలయపు ఆరు దశాబ్దాల నిరంతర కృషి ఫలితమే యీ వజ్రోత్సవాలని చెప్పవచ్చును. ఈగ్రంథాలయపు భాషాసేవ అవిచ్ఛిన్నమైయింకను తరతరముల వరకు సాగిపోగలదని మా ప్రగాఢమైన విశ్వాసము.

సామాన్యమైన పరిస్థితులలో గ్రంథాలయ స్థాపన అంత ప్రాముఖ్యత వహించవలసిన విషయముకాదు. కాని అరువది సంవత్సరాలక్రిందట తెలంగాణా ప్రాంతములో ప్రత్యేకించి హైదరాబాదు నగరములో వ్యాపించియున్న రాజకీయ, సాంఘిక, సాంస్కృతిక పరిస్థితులు మిక్కిలి అసామాన్యమైనవి. దేశము తెలుగు దేశమే; ప్రజలు తెలుగువారే; అయినప్పటికిని తెలుగు భాష మాట్లాడుట, తెలుగు సంస్కృతిని ప్రదర్శించుట నేరముగా నెంచెడి రోజులవి. 'తెలుగు' పేరుతో యే చిన్న పని జరిగినప్పటికిని యేదో ఉద్యమము వాసనలు, యేదో విప్లవము ఛాయలు ప్రభువులకు సోకెడివి. ప్రభువుల యీ వింత మనస్తత్వము ఫలితముగనే యే చిన్న అవకాశము దొరికినను తెలుగు ప్రజలలో తెలుగుభాషాభిమానమును, తెలుగుజాతీయాభిమానమును రేకెత్తించుటకు నాటిపెద్దలు ప్రయత్నించినారు. ఇట్టి ఉద్దేశ్యముతోనే తెలంగాణా ప్రాంతములోని హైదరాబాద్, వరంగల్ తదితర ప్రాంతాలలో గ్రంథాలయాల స్థాపన జరిగినది. అన్య భాషా వ్యామోహము చీకటివలెముసురుకున్న ఆనాడు కృష్ణదేవరాయాంధ్ర భాషానిలయం ఒక కాంతి పుంజమువలె అవతరించినది. ఈ అవతరణకు కారకులైన కీర్తిశేషులు కొమర్రాజు వేంకట లక్ష్మణరావు, రావిచెట్టు రంగారావు, మనగాల రాజాగారలు తెలుగువారికి చిరస్మరణీయులు.

అరువది సంవత్సరాలకాలము గడచిపోయిన తరువాత యీరోజు మనకు కొన్ని విషయాలు స్పష్టముగా గోచరించుచున్నవి. ఆ రోజులలో గ్రంథాలయాలు బహుళార్థక పథకాలుగ పనిచేసినవి. కేవలము గ్రంథాలయములుగ మాత్రమేగాక తెలుగు జాతీయోద్యమమునకు గూడ కొంత ఊతనిచ్చినవి. అది ఆరోజులలో అత్యంతావశ్యకమైయుండెను. అందువలన గ్రంథాలయాల అసలు ఉద్దేశ్యాలకు గూడ కొంత భంగము కలిగినదని భావించవచ్చును. అయితే యెట్టి త్యాగాలతోనైనా మన జాతీయోద్యమమును ముందుకు తీసుకపోవలసిన అవసరము నాడు యేర్పడియుండెను. ఈ అవసరమును పూర్తిచేయుటకు అనగా తెలుగు భాషాభిమానమును పెంపొందించి తెలుగు జాతీయ ఉద్యమమునకు పుష్టిని కలిగించుటలో కృష్ణదేవరాయాంధ్ర భాషానిలయము ప్రశంసనీయమైన పాత్రవహించినది. గ్రంథాలయ ఉత్సవాల ద్వారా తెలంగాణా ప్రాంతమున మాతృభాషాభిమానము, జాతీయాభిమానము, తెలుగు సంస్కృతిపై గౌరవము బహుళముగా కలిగినవనిచెప్పవచ్చును. రజాకారు మత దురహంకార ఉద్యమము తీవ్రతనుదాల్చనున్న తరుణమున వరంగల్లు శబ్దానుశాసనాంధ్రభాషా నిలయపు ఉత్సవాలు తెలుగుప్రజా హృదయాలలో కలిగించిన జాగృతిని యెన్నటికిని విస్మరించలేము. ఒక్క మాటలో తెలంగాణాయందు గ్రంథాలయోద్యమము ఒక ప్రత్యేక చరిత్ర.

ఈనాటి పరిస్థితులు వేరు. దశాబ్దాల క్రిందట మన గ్రంథాలయోద్యమ ఉద్దేశ్యాలలో సవరణలు జరుగవలసి యున్నది. నేడు మనకు పరిశోధకులకు గూడ పసికిపచ్చెడి సువ్యవస్థితమైన గ్రంథాలయాల అవసరము యెంతోకలదు. గ్రంథాలయాలలో మనకు కావలసిన పుస్తకాలు దొరుకని నికృష్ట పరిస్థితి యింకను కొనసాగుచున్నది. అత్యంతాధునికమైన శాస్త్రీయ పద్ధతులలో సర్వాంగ పుష్టికలిగిన గ్రంథాలయాలను రూపొందించ వలసియున్నది. అత్యంత ప్రాచీనమైన గ్రంథాలు మొదలుకొని నేటివరకు ప్రచురితమైన గ్రంథాలతో నిండి యున్నపుడే గ్రంథాలయము పేరు సార్థకము కాగలదు. ఈ సూచనలను గ్రంథాలయోద్యమ కార్యకర్తలు గమనించగలరని విశ్వసించుచున్నాము. కృష్ణదేవరాయాంధ్ర భాషానిలయపు వజ్రోత్సవాలను నిర్వహించిన కార్యకర్తలకు మా హృదయపూర్వక అభినందనలను అందజేయుచున్నాము.

రంగంపేట గ్రామంలో వడగండ్ల వాన

రంగంపేట, మార్చి 26

మెదకు తాలూకా రంగంపేట దాని పరిసర గ్రామాలలో 21వ తేదీ నాడు సాయంత్రము గాడ్పుతో కూడిన వడగండ్ల వానపడి పంటలు పూర్తిగా ధ్వంసము అయినవి. ఈ రాళ్ళవానవల్ల తాలిపంట సుమారు ఒక లక్షకుపైగా నష్టము వాటిల్లినట్లు తెలియుచున్నది. పశువులు గూడా చనిపోయినవి.

కెన్నడీ సతీమణి జాక్విలిన్‌కు జైపూర్‌లో గవర్నర్ గురుముఖ్ నిహాల్ సింగ్‌చే రాజస్థానీ సంప్రదాయ నిద్దముగా స్వాగతము ఇవ్వబడినప్పటిదృశ్యం.

ప్రతివారికీ అర్థం కావాలన్న నియమం ఒక్కకవిత్వానికేనా?

సైన్స్, ఆర్థికశాస్త్రం, సంగీతం అందరికీ అర్థమౌతున్నాయాఅని శ్రీవిశ్వనాథవారి ప్రశ్న

(మా విలేఖరి)

హైదరాబాదు, మార్చి 26

"కవితను అర్థంచేసుకొని దాని స్ఫూర్తిని గ్రహించడానికి సంస్కారగతంగా వ్యవధిపడుతుంది. దీనికై ప్రయత్నించేవారు కొందరు తమ ఆశయం సిద్ధించకుండానేరాలిపోవడమూ జరుగవచ్చు. వాస్తవానికి పోతన్నగారి భాగవతంలో పేర్కొనబడ్డ "కళ్యాణాత్మకమైన విష్ణుకథలాకర్ణించుచున్" అన్న వద్యస్ఫూర్తిని తెలుసుకొనడానికి నాకు 62యేండ్లుపట్టాయి" రమణమహర్షి కథలు వింటున్నసమయంలో నాకావద్యస్ఫూర్తి అనుభూతమైంది. అని కవి సామ్రాట్ శ్రీ విశ్వనాథ సత్యనారాయణ నిన్న శ్రీకృష్ణదేవరాయ ఆంధ్రభాషానిలయం వజ్రోత్సవాల సాహిత్య సదస్సులో ప్రసంగిస్తూ అన్నారు. ఆంధ్రప్రదేశ్ ఆస్థానకవి మధ్వశ్రీ శ్రీకృష్ణాచార్య అధ్యక్షత వహించారు.

శ్రీ సత్యనారాయణ వసంగించుటకు ముందు సభలో శ్రీ తెన్నేటి విశ్వనాథం సంస్థ వజ్రోత్సవ సంచికను ఆవిష్కరిస్తూ భాషానిలయంతోతమకు గల పరిచయానుభవాలను సంచికలో పేర్కొనబడ్డ అంశాలను ప్రస్తావించారు. భాషానిలయం అధ్యక్షుడు శ్రీ కోదాటి నారాయణరావు వజ్రోత్సవ సంచికను పరిచయం చేశారు.

శ్రీ విశ్వనాథవారు తమ ప్రసంగంలో [illegible] ద్వేషం [illegible] విశ్వంభించి నిండిఉన్నాయని వీటిప్రభావం కవిత్వంమీద ప్రసరించడం అభిలషణీయం కాదనీ అన్నారు.

కవిత్వం యెలా ఉండాలి అన్న అంశంపై పలువురు పలు అభిప్రాయాలను వ్యక్తం చేయడం జరుగుతున్నదని కొందరు కవిత్వం అందరికి తెలిసేలా ఉండాలని వాదించటం తటస్థిస్తున్నది. ఏ వ్యవహారంలోనూ దేనిమీద లేని యీలాంటి విధినిషేధాలు, ఆంక్షలుకవిత్వంమీదనే యెందుకుఅమలు జరుపుటకు ప్రయత్నిస్తున్నారో అర్థం కావటంలేదని శ్రీ సత్యనారాయణ ప్రస్తావించారు. కవిత అందరికి అర్థం కావాలనటంలో అర్థంలేదని ఆయన అన్నారు భానినివెంటనే అర్థంచేసుకొని రసాస్వాదన చేసుకోగలిగిన శక్తిమంతులు, శక్తిహీనులు ఉండటంసహజమని ఏదైనాఒక కవితను అర్థం చేసుకోలేని వారున్నంతమాత్రాన దానినివిమర్శించటం దూషించడంఉత్తమసాహితానికిఅపకారంచేసినట్లే కాగలదనిఆయన పేర్కొన్నారు. మనుష్యుల్లో భిన్నశక్తులు, శక్తులుఉన్నట్లే సమాజంలో అనేక వైవిధ్యం ఉన్నట్లే కవిత్వం కూడా వైవిధ్య సమన్వితంగా ఉండకతప్పదు. ఇదే విధంగా కవిత ఉండాలనడం కూడదు. కవిత పరిపుష్టంగా నిర్భరంగా ఉండకూడదనరాదు. వ్యక్తి సంస్కారాన్ని బట్టి కవిత అను భావ్యమౌతుంది. చేతిలో రెండురూపాయలు పెట్టుకొని వందరూపాయల వస్తువును కొనలేని వాడువందరూపాయలవస్తువు మార్కెటులోనే ఉండరాదని వాదిస్తే మంచిదేనా? అని శ్రీవిశ్వనాథ సత్యనారాయణ ప్రశ్నించారు. కందుపుష్టిగల మానవుడు ఉడకాదు పుఫ్ అనిఊదితే పడిపోయే మనుషులే ఉండాలని శాసించడం ఎంత అనువైన విషయం అని పృచ్ఛచేశారు. అందరికీ అర్థం కావాలన్న నియమం ఒక్క కవిత్వానికేనా? సంగీతం అంతా అర్థమై తలవూపుతున్నామా? ఎకనమిక్స్, సైన్స్ అందరికీ అర్థమవుతున్నాయా? మరి అలాంటి వాటిని అవసరం లేదనడం లేదే! కవితకూడా అర్థంకాకపోయినా శబ్దనిష్టమైన లయం ప్రభావస్ఫూర్తి వరకైనా అనుభూతం చేయగలదేమో! నిజానికి ఒకొక్క గావంస్ఫూర్తి అనుభూతం కావడానికి జన్మయే చాలదేమో" అని శ్రీ విశ్వనాథ సత్యనారాయణ వివరించారు. పాఠకుని హృదయ స్పందనానికి దోహదపడి పాఠకుని ప్రదీపితుని చేయగల పద ప్రయోగౌచితితో కూడినదే గ్రాంధిక భాష అని శ్రీ సత్యనారాయణ తమ ప్రసంగంలో నిర్వచించారు. సాహిత్యంలో బ్లాక్ మార్కెట్ ప్రవేశపెట్టవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు.

కృష్ణదేవరాయ ఆంధ్రభాషానిలయం సాహితీపరులను, కవులను, పండితులను, యితర రంగాలకు చెందిన ప్రముఖులను ఆదరించి వారి ప్రతిభను వికసింపచేయుటకయి వివిధ రీతుల కృషిచేసిన సంస్థ. ఈ గ్రంథాలయము ద్వారా సాగిన భాషాప్రచారము యెనలేనిది. దీనినభివృద్ధి చేయుటకయి కీ. శే సురవరం ప్రతాపరెడ్డి ఆంధ్రపితామహ శ్రీ మాడపాటి హనుమంతరావు, బూర్గులరామకృష్ణరావు మొదలయిన ప్రముఖులు యెక్కువగా కృషిచేసి చరితార్థులైనారు. దిన దిన ప్రవర్ధమానమై యీనాడు వజ్రోత్సవాలు జరుపుకొంటున్న యీ సంస్థ భవిష్యత్తులో సాహిత్యముతోపాటు సాంస్కృతిక, కళారంగాలలోకూడా కృషిచేసి నూతన చరిత్రను సృష్టించుకోగలదని ఆశిస్తున్నామని శ్రీ విశ్వనాథ వారన్నారు.

సభాప్రారంభములో శ్రీ గిడుగు సీతాపతి ప్రసంగిస్తూ సాహిత్య రంగములో దూషణలు పనికిరావన్నారు- భాషాపరిణామాన్ని ఆయన వివరిస్తూ నేటి కొంతలతో పూర్వరచనల్ని కొలవరాదన్నారు. భాషాడంబరం కన్నా భావ సౌశీల్యము కవితకు అవసరమని పేర్కొన్నారు.

అధ్యక్షులు శ్రీ శాస్త్రికృష్ణాచార్య తమ ప్రసంగములో సంస్కృత భాష వినా సంస్కృతి లేదనీ ప్రతి ఇంటా సంస్కృత భాష వినిపించాలన్న ధ్యేయమే తనకున్నదనీ వక్కాణించారు.

శ్రీయుతులు ఖండవల్లిలక్ష్మీరంజనం, దివాకర్ల వేంకటావధాని, నిడదవోలు వెంకట్రావులు కూడా సాహిత్యప్రసంగాలు కావించారు.

రాత్రి "దొంగ" "ఇబ్బందులు" అను నాటికలు "అప్పాజీ అవసానం" ఏకపాత్రాభినయం, "కృష్ణరాయ వారం" నాటకం ప్రదర్శించబడ్డాయి.

పంజాబ్ బడ్జెటులో 14 లక్షల లోటు

చండీగఢ్, మార్చి 26

నూతన సంవత్సరానికి పంజాబ్ ప్రభుత్వ బడ్జెటును నేడు అసెంబ్లీలో పంజాబ్ ఆర్థికమంత్రి డా॥ గోపీచంద్ భార్గవా ప్రవేశపెట్టారు. ఇందులో 14 లక్షల లోటు చూపబడింది.

ఆదాయం 87 కోట్ల 1 లక్ష అనీ ఖర్చు 87 కోట్ల 15 లక్షలనీ బడ్జెటులో వివరించబడింది. కాగా లోటు 14 లక్షలు. 1961-62 బడ్జెటు సవరించబడిన అంచనాల ప్రకారం 5 కోట్ల 80 లక్షల మిగులు ఏర్పడింది.

ప్రస్తుతానికి మొదటి మూడు మాసాల నిమిత్తం పద్దుల ఆమోదానికి అర్థించబడింది.

అల్జీరియాలో మార్చి 25న 20 మంది మృతి

అల్జీర్స్, మార్చి 26

అల్జీరియా అంతటా సాగుతున్న విధ్వంస హత్యాకాండ సందర్భంగా మార్చి 25న 20 మంది చనిపోయారు. 68 మంది గాయపడ్డారు. అల్జీర్స్ నగరంలో నే 16 గురు ముస్లింలు చనిపోయారు. 18 మంది గాయపడ్డారు.

తిమింగల ఘాతానికి ఒకని మృతి, మరొకని మాయం

విశాఖపట్నం, మార్చి 26

గతశుక్రవారంనాడు ఒక ఆయిల్ టాంకర్ నౌక సముద్రములో ప్రయాణము చేస్తుండగా దాని ప్రొపెల్లర్‌ను ఒక తిమింగలంతోకతో కొట్టిన ప్రమాదమందు ఒక జాలరి మరణించాడు, మరో జాలరి కనరావడములేదు.

ఫతీమాపూర్‌లో గ్రామనాయక శిక్షణ శిబిరం

షాద్‌నగర్ సమితిబ్లాక్ నిర్వహణ

హైదరాబాద్, మార్చి 26

షాద్‌నగర్ పంచాయతీ సమితి బ్లాక్ ఆధ్వర్యాన యీనెల 12 నుంచి 14 తేదీవరకు ఫతీమాపూర్‌లో నిర్వహించిన సమగ్ర గ్రామనాయకుల శిక్షణ శిబిరాన్ని సమితి అధ్యక్షులు శ్రీ రాందేవ్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మల్లాపూర్ సర్‌పంచ్ శ్రీ రాజరత్న రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ శిబిరములో యువకులకు వ్యవసాయ రంగములో శిక్షణ ఇవ్వబడినది. శిబిరములో గ్రామ నాయక శిక్షణ పొందవచ్చిన యువకులనుద్దేశించి శ్రీ రాందేవ్ రెడ్డి వివిధ అంశాలపై ప్రసంగించారు. బ్లాక్ అభివృద్ధి శాఖాధికారి డా॥ ఎ. ఎస్. రామచంద్రన్ తృతీయ పంచవర్ష ప్రణాళిక లక్ష్యాలను స్థూలముగా వివరించారు.

మహబూబ్‌నగర్ డివిజనల్ పంచాయతీ ఆఫీసర్ పంచాయతీల ప్రాముఖ్యాన్ని పేర్కొంటూ ఉపన్యసించారు. వ్యవసాయ విస్తరణాధికారి భారత దేశములో అమలు పరచనిర్దేశించిన అధునాతన వ్యవసాయ పద్ధతులను వాటిప్రయోజనాలను తెలియచేశారు. సాయంత్రము శిబిర విద్యార్థులచే గ్రామీణ స్థాయికి చెందిన క్రీడాకార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.

మర్నాడు పంచాయతీరాజ్ డిప్యూటీ కమీషనర్ శిబిరాన్ని సందర్శించారు. ఆయన సమక్షములో శిబిర విద్యార్థులు శ్రమదానకార్యక్రమాన్ని నిర్వహించారు. కొత్తూరు పంచాయతీ సర్‌పంచ్ కృష్ణయ్య కోరికపై పంచాయతీరాజ్ డిప్యూటీ కమీషనర్ విద్యార్థులకు హితవు చెబుతూ సభలో ఉపన్యసించారు. తరువాత ఆయన బ్లాక్‌లోని వివిధశాఖల విస్తరణాధికారులతో వివిధ పనులపైచర్చలు జరిపారు. అనంతరము మహబూబ్‌నగర్ జిల్లా వైద్యాధికారి కుటుంబనియంత్రణ పథకము ప్రాముఖ్యము గురించి గ్రామ ఆరోగ్య పారిశుధ్యములను గురించి వివరిస్తూ ప్రసంగించారు. శిబిరం సాగిన మూడు రోజులలోను ప్రముఖుల ఉపన్యాసాలువ్యవసాయం, పశుపోషణ, సహకారము, నిర్బంధ ప్రాథమిక విద్య మొదలైన వాటిపై గ్రూప్ సమావేశాలు యేర్పాటు చేయబడినవి. కంపోస్టు పొగరాని పొయ్యిలు, వాటర్ సీల్ మరుగుదొడ్లు మొదలైనవి తయారుచేసే విధానాలు ప్రదర్శించబడినవి. విద్యార్థులు యీమూడు రోజులలోను శ్రమదానముద్వారా గ్రామములో అడ్డరోడ్లను (లింకురోడ్డు) నిర్మించటం జరిగింది. సాయం సమయంలో క్రీడాపోటీలు సాంస్కృతిక నాటక కార్యక్రమాలు చలన చిత్రప్రదర్శనలు నిర్వహించబడినవి. కొత్తూరు సర్‌పంచ్ శ్రీ కృష్ణయ్య వందన సమర్పణతో శిబిరము ముగిసింది. ....—

పంటలను నాశనం చేసే క్రిమికీటకాలు

బెంగుళూరు, అణ్ణామలై నగరాల్లో పరిశోధనలు

న్యూఢిల్లీ, మార్చి 26

పంటలను నాశనం చేసే క్రిమికీటకాదులు తెగుళ్ళను నివారించే పరిశోధనలు చేయటానికి రెండు భారతీయ సంస్థలకు అమెరికా వ్యవసాయశాఖ వారు గ్రాంట్లు ఇచ్చారు.

తొలుపుడు పురుగులు మొదలైన క్రిమికీటకాదులను గురించి మూడేళ్ళపాటు పరిశోధనలు ఎగ్రేరా చేసేటందుకు బెంగుళూరులోని కామన్ వెల్త్ ఇన్‌స్టిట్యూట్ ఆన్ బయోలాజికల్ కంట్రోలుకు అమెరికా ప్రభుత్వం 89,867 డాలర్లను ఇండియాలో తమ రూపాయి నిధులనుంచి ఇచ్చారు. ఇండియాలోనేకాక యూరోపియన్ తదితర మొక్కజొన్న తొలుపుడు పురుగుల విషయమై బయోలాజికల్ కంట్రోలు సంస్థలో శాస్త్రవేత్తలు పెద్దఎత్తున పరిశీలనలు, పరిశోధనలు గావిస్తారు.

అణ్ణామలై నగర్‌లోని అణ్ణామలై విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు నేలలో నివసించే జీవగణాల ప్రకృతి; వేర్వేరు నేలల్లో వేర్వేరు రకాల పురుగులు, వీటిమీద ఎరువుల ప్రభావం; నేలలోని సూక్ష్మజీవుల మూలముగా మొక్కలకు తగిలే తెగుళ్ళను నిర్మూలించటంలో ఎరువుల ఉపయోగం వగైరా విషయాలను గురించి పరిశోధనలు చేస్తారు.

అమెరికన్ పంటలను విదేశాలలో విక్రయించగా వచ్చిన విదేశీ ద్రవ్యం నుంచిఈరెండుగ్రాంట్లనూఇస్తున్నాయి.

ప్రఖ్యాత శాస్త్రజ్ఞుడు ప్రొ॥ ఆగస్టీపిశార్డు మృతి

లాసానీ (స్విట్జర్లండ్), మార్చి 26

సముద్ర రసాయనాల పరిశోధనల్లో నిపుణుడు ప్రథమగణ్యుడునగు ప్రొఫెసర్ ఆగస్టీపిశార్డు 24వ తేదీరాత్రి తన 78వ ఏట హృద్రోగంతో మరణించాడు. అంతరిక్ష వాతావరణ పరిశోధకుల్లోకూడా విశార్డుప్రథముడు. 1931 లోనే ఆతడు ఒక బెలూనులో 16వేల మీటర్ల ఎత్తుకు ఎగిరాడు.

ఏమాత్రం భూభాగం ఇండియా వదులుకోదు

భారత ప్రధాని శ్రీనెహ్రూ పునరుద్ఘాటన

న్యూఢిల్లీ, మార్చి 26

చైనా తమకు చెందాలని వాదించుతున్న లేదా ఆక్రమించుకున్న భారత భూభాగాన్ని ఏ మాత్రము భారతదేశము వదులుకోజాలదనీ కాని ఏదైనా ఇక్కడో అక్కడో కొద్దిపాటి సర్దుబాట్లయితే సంప్రదింపులకు సంబంధించిన విషయమనీ నేడు ప్రధాని శ్రీ నెహ్రూ పునరుద్ఘాటించారు.

భారత భూభాగము ఏదీ కూడా వదులుకోబడదన్నహామీకై శ్రీరామారెడ్డి కోరగా ప్రధాని శ్రీ నెహ్రూ యీ జవాబు నిచ్చారు. నిన్న వివాదాల విషయములో చైనవృటికి చైనా వహిస్తున్న దృక్పథము దృష్ట్యా ఇండియా చర్చలకు సంసిద్ధము కావాలని శ్రీ ఎ. డి. మణి కోరారు. చిన్న విషయాలలోకూడా ప్రభుత్వము నిస్సంకోచముగా వ్యవహరించాలన్నారు అందుకు ప్రధానిశ్రీనెహ్రూ ఎవరేదృక్పథము పూని ఉన్నప్పటికీ మా మనస్సులు మాత్రము సరైన పని చేయడానికి నిస్సంకోచంగానే వ్యవహరిస్తాయన్నారు.

వాషింగ్టన్ పోస్టు పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూను తిరిగి ప్రస్తావించి శ్రీ నెహ్రూ తాను అక్సాయిచిన్‌రోడ్ మనవైనాకు కాలుకిస్తామన్న ప్రతిపాదన చేయనే లేదన్నారు. ఉభయ పక్షాల మధ్య వివాదము పరిష్కారమయ్యేవరకూ చైనా భారతపటాల్లో చూపబడిన ప్రాంతాలనుండి ఇండియా-చైనా పటాల్లో చూపబడిన ప్రాంతాలనుండి వైదొలగాలనీ తెండేళ్ళక్రితము సూచించబడిన విషయము తాచావిలేఖరితో ప్రస్తావించనన్నారు. కాబట్టి పరిష్కారము అయ్యేవరకూ అక్సాయిచిన్‌రోడ్ చైనా వారు వాడుకోవచ్చునన్నాను. మళ్ళీ ఆ ప్రసక్తే రాలేదట కూడా.

పాకిస్తాన్ - అస్సాం సరిహద్దుల్లో పోలీసు బందోబస్తు

తూర్పుపాకిస్తాన్ నుండి అస్సాంలోకి దొంగతనముగా వలసరావడాన్ని నిరోధించేందుకు అస్సాం ప్రభుత్వము సరిహద్దులలో పోలీసు బలగాన్ని పెంచదలుస్తున్నట్లు మంత్రి శ్రీ బి. ఎస్. దాతార్ లోకసభలో చెప్పారు. అస్సాం సరిహద్దు జిల్లాలో జనాభా రెండు మూడు రెట్లు పెరిగిందట. ఈ జనాభా పెరుగుదల కొంతవరకు పారిశ్రామికీకరణంవల్ల కావచ్చునని కూడా ఆయన అన్నారు. పదేళ్ళలో అస్సాం ముస్లిం జనాభా 88.56 శాతం పెరిగిందట, హిందూ జనాభా 88.94 శాతం పెరిగిందట.

కర్నపులీ డాంకు నిరసన

సొంతముగా నిర్ణయము తీసుకొని కర్నపులీ డాంను పాకిస్తాన్ నిర్మించడానికి భారత ప్రభుత్వము ఆక్షేపణ తెలిపిందని నేడు లోకసభలో ప్రధాని శ్రీ నెహ్రూ తెలిపారు. శ్రీ హోంబాయిదా తేదలిచిన వాయిదా తీర్మానానికి జవాబిస్తూ శ్రీ నెహ్రూ ఈ ప్రకటన చేసిన అనంతరము స్పీకర్ తీర్మానాన్ని నిరాకరించారు.

హిందీ పరీక్షా ఫలితాలు

మెరిట్ వారీగా

హైదరాబాదు, మార్చి 26

హైదరాబాదు హిందీ ప్రచారసభగత ఫిబ్రవరిలో హిందీ నాగరిబోధ్, ప్రవేశిక, ప్రథమ పరీక్షల ఫలితాలలోని మెరిట్ వారీ జాబితా (పరీక్షా కేంద్రాలతో సహా) దిగువనీయబడినవి.

నాగరిబోధ్

ప్రథమ శ్రేణి- 199 శ్రీ ఎ. లక్ష్మయ్య (శ్యాంపేట) ద్వితీయశ్రేణి- 258 శ్రీ యం. రామచంద్రయ్య వరంగల్ జైల్) తృతీయశ్రేణి-244 మూర్తి మాధవరావు (కవుగల్)

ప్రవేశిక

ప్రథమ- 4786 శ్రీ శంకరప్ప (హనకోని) ద్వితీయ 4166 శ్రీకిషన్ (ఖైరంగాబాద్) తృతీయ 662 శ్రీ మోహన్‌లాల్ (రాజేశ్వర్)

ప్రథమ

ప్రథమశ్రేణి- 4496 శ్రీవయ్యద్ వసీముల్ హక్ (నిర్మూర్) ద్వితీయ శ్రేణి 2218 కుమారి అజీజియా బేగం (శాంపూరు) తృతీయ శ్రేణి- 1486 శ్రీ యన్నం మస్తాన్ రావు (ఒంగోలు).

ఉత్తమ పంచాయతిగా బాబాసాగర్

ఆదిలాబాద్, మార్చి 26

సిర్పూర్ కాగజ్‌నగర్ ప్రాంతానికి చెందిన బాబాసాగర్ గ్రామ పంచాయతి ఉత్తమ గ్రామపంచాయతిగా నిర్ణయింపబడి ప్రభుత్వంచే వెయ్యిరూపాయల బహుమతిని పొందింది.

స

గ మ ని ం చ ం డి

వ్రయివేటుగా విద్యార్థులకు శిక్షణ నిచ్చుటకు 1941లో సంస్థ స్థాపించినప్పటినుండి ఆంధ్రా యూనివర్సిటీ పరీక్షా కేంద్రములకు (బాల బాలికలను) వెంట తీసుకొని వెళ్ళేపద్ధతిని ఇంతవరకు ప్రైవ్రయిటర్ గాని లేక స్టాఫ్ ఏ ఇతర సభ్యుడు కాని చేసియుండలేదని స్టూడెంట్స్ కాలేజీ మరియు స్టూడెంట్స్ ఇన్‌స్టిట్యూట్ వారు ప్రజలకు తెలియ జేయుచున్నారు.

ఎన్. మనోహర్ రావు
ప్రిన్సిపాల్
స్టూడెంట్స్ కాలేజి మరియు స్టూడెంట్స్ ఇన్‌స్టిట్యూట్.

మెసర్స్ కల్వసూర్యనారాయణ
ఉస్మాన్‌గంజ్ అండ్ కమీషన్ ఏజంటు
ఫోన్ నెం. 4412
హైద్రాబాద్, మార్చి 26
(క్వింటల్ ధరలు)

(క్వింటల్ అంటే 100 కిలోగ్రాములు)	
పాలకుర్రు బియ్యం	57-00 59-50
గుజ్జలు	60-50 61-50
నెం. 19 నెంబర్లు	58-00 61-00
దొడ్డు బియ్యం	55-00 57-00
గర్కలు	56-00 58-00
వానకరాంలు	60-00 62-00
బంగారు తీగెలు	78-00 80-00
గొట్టెబియ్యం	52-00 54-00
24 నెంబర్లు	64-00 65-00
ఎస్.కె.కె. బియ్యం	62-00 68-00
కొత్తసాంబర్లు	62-00 78-00
పాతసాంబర్లు	78-00 94-00
కుసుమ బియ్యం	57-00 59-00
పచ్చజొన్నలు	86-00 87-50
చట్టి జొన్నలు	87-00 89-00
తెల్లజొన్నలు	42-00 44-00
పసుపు	114-00 116-00
కందులు పెద్దవి	41-00 42-50
కందులు చిన్నవి	85-00 87-00
మినుములు	58-00 64-00
పెసగలు	42-00 48-00
పెసలు	44-00 46-00
ఉలవలు	27-50 31-00
శెట్లం	22-00 87-00
మిరపకాయలు	100-00 170-00
చింతపండు	50-00 90-00
పుల్లిగడ్డ	6-00 9-00
యెల్లిగడ్డ	50-00 70-00
తెల్లనువ్వులు	118-00 182-00
ఆముదాలు	61-00 62-00
ధనియాలు	65-00 72-00
జీలకర్రలు	45-00 47-00
ఇలాతివల్కు పెద్దది	97-00 102-00
ఇలాతివల్కు సం॥ 18	71-00 79-00
బన్సి గోధుమలు	57-00 62-00
శర్బతి గోధుమలు	58-00 58-00
పట్రిగింజలు	88-00 87-00
కందివప్పు పెద్దది	57-00 59-00
కందివప్పు చిన్నది,	49-00 51-00
పెసగవప్పు	47-00 58-00
మినువవప్పు	90-00 91-00
పెసరవప్పు	68-00 70-00
వల్కు సూపె 10 కిలో	18-25 18-50
కల్లుపిండి	22-25 28-50
అనుములు	84-00 89-00

ఈ ప్రకారము యీ రోజు అయిన ధరలు వ్రాయించినాము గిట్టినసరుకులు పంపవచ్చును, తెప్పించుకోవచ్చును.

వెండి బంగారు ధరలు

నముద్రాల రాఘవులుగారిచందర్యిన
ఫోన్ నెం. 4890.
హైద్రాబాదు, మార్చి 26

బంగారం 10 గ్రాం	128-00
అశోక్ చిప్ ,,	128-25
సవరను	97-00
వెండి (1కిలోగ్రాం)	222-50
వెండి చిల్లెర	2-25

డా॥ రంగనాధంకు 'ఆంధ్రవాఙ్మయసూచిక' కృతి సమర్పణం

కృష్ణదేవరాయాంధ్ర భాషానిలయ వజ్రోత్సవాల సందర్భంగా

(వ. వి)

హైద్రాబాద్, మార్చి 26

"గ్రంథాలయోద్యమంలోను, గ్రంథాలయ శాస్త్రవాఙ్మయంలోను 1927 నుంచి నేటివరకు డా॥ ఎస్. ఆర్. రంగనాధం చేస్తున్నకృషి అనిర్వచనీయమైంది. ఆయన ఋషివంటి వాడు. ఆయన మనదేశానికేకాక ప్రపంచమంతటికీ గ్రంథాలయ శాస్త్రవేత్తగా సేవచేసిన తపస్వి. అటువంటి దీక్షాపరునికి "ఆంధ్ర వాఙ్మయ సూచిక, గ్రంథాన్ని కృతిఇవ్వడం ఎంతో సమంజసంగాఉంది" అని నిన్న ఉదయం ఆంధ్రసారస్వత పరిషత్తు ఆవరణలో జరిగిన శ్రీకృష్ణదేవరాయాంధ్ర భాషానిలయ వజ్రోత్సవాల రెండవ రోజు కార్యక్రమమందుజరిగిన గ్రంథాలయ శాస్త్రగోష్ఠిలో శ్రీ అయ్యంకి వెంకటరమణయ్య అన్నారు.

తొలుత శ్రీ కోటాచి వారాయణ రావు స్వాగతం చెబుతూ కార్యక్రమంలో లేనిఅంశం "ఆంధ్రవాఙ్మయ సూచిక" గ్రంథ కృతిసమర్పణమని తెలిపి ఈ వజ్రోత్సవాల సందర్భంలో డా॥ రంగనాధంకు ఈ గ్రంథం కృతి ఇవ్వడం ఒక విశిష్టత అని పేర్కొన్నారు.

శ్రీ పాతూరి నాగభూషణం ప్రసంగిస్తూ "ఆంధ్ర వాఙ్మయసూచిక" గ్రంథప్రచురణలో పడినఇబ్బందులను, చేసినకృషిని పేర్కొన్నారు. భారత ప్రభుత్వం గ్రంథ ప్రచురణకు సహాయ పడడం శ్రీ వెలగా వెంకటప్పయ్య నిరంతరకృషియే. ఈ గ్రంథం ఇప్పటికైనా ప్రచురించగలగడానికి దోహదమైందని శ్రీ నాగభూషణం తెప్పారు శ్రీరంగనాధన్, 71 వ జన్మదినోత్సవం దర్భంలో చంద్రుడికాక నూలు పోగులా ఈ గ్రంథం కృతిసమర్పణోత్సవం నిన్న జరిగింది.

తరువాత శ్రీ రంగనాధంను చందన తాంబూలాదులతోను దుశ్శాలువతోను సత్కరించారు.

శ్రీ రంగనాధం సమాధానంచెప్తూ శ్రీ అయ్యంకి వెంకటరమణయ్య తనకంటె పెద్దలనీ వారి పొగడ్తలకు తానే నవర్తుడననీ ఋషులకు, తపస్వులకు ఉండవలసిన ఆతత్త్వగానిదానిప్రభావముగాని తనలో లేవనీ అన్నారు. 1927లో మద్రాసులో జరిగిన కాంగ్రెసు సభలలో ఏర్పాటు చేయబడిన గ్రంథాలయానికి తమను కార్యదర్శిగా ఉండమని శ్రీ అయ్యంకి వారు తమను కోరినట్టు తాము రాజకీయాలలో తలదూర్చడం ఇష్టంలేక ఒప్పుకోలేదనీ, తరువాత ఒక మిత్రుడి హామీ వల్ల శ్రీ అయ్యంకివారి ఆహ్వానాన్ని అంగీకరించామనీ శ్రీ రంగనాధం పేర్కొన్నారు. మద్రాసు గ్రంథాలయోద్యమానికి శ్రీ అయ్యంకివారు పరోక్షంగా పితృసమానులనీ వారి ప్రేరణవల్లనే తాము అక్కడ గ్రంథాలయ స్థాపనకు పూనుకున్నామనీ, శ్రీ రంగనాధం అన్నారు.

ఈ గోష్ఠిని డా॥ జి. యస్. మేల్కోటే ప్రారంభిస్తూ, 1955లో జెనీవాలో కాకతాళీయంగా తాము శ్రీ రంగనాధమును దర్శించినప్పుడు వారు గ్రంథాలయోద్యమం నుంచి విరమిస్తున్నట్టు చెప్పినప్పుడు మహా మహులంతా ఇలా ఉద్యమాల నుంచి విరమిస్తున్నందుకు విచారించామనీ, ఈవాడు తిరిగి శ్రీ రంగనాధంను ఈ వేదికమీద చూడడము ఎంతో సంతోషముగా ఉందనీ, ఆయనకు "ఆంధ్ర వాఙ్మయ సూచిక" గ్రంథము 17వ జన్మదినోత్సవ సందర్భములో కృతి ఇవ్వడము ఎంతో ఆనందాన్ని కలిగించిందనీ అన్నారు.

హైద్రాబాద్‌లో గ్రంథాలయోద్యమాన్నిగూర్చి తెల్పుతూ శ్రీ మేల్కోటే శ్రీ కృష్ణ దేవరాయ ఆంధ్రభాషానిలయము సాంస్కృతికముగానే, రాజకీయముగాకూడా తెలంగాణా ప్రజలలో ఎంతో చైతన్యము కలిగించిందనీ, తమకు వైద్యశాస్త్రములోగల అభిరుచి క్రమముగా గ్రంథాలయశాస్త్రముమీదికి, ఉద్యమము వైపునకూ మొగ్గిందనీ తెలిపారు.

తరువాత శ్రీ కె. రామకృష్ణారావు తమ ప్రసంగములో లోకల్ లైబ్రరీ అధారిటీస్ చేస్తున్న కృషిని, ప్రభుత్వము ఇస్తున్న సహాయాన్నీ పేర్కొంటూ లోకల్ లైబ్రరీ అధారిటీను, పబ్లిక్ లైబ్రరీలు ఎదుర్కొంటున్న సమస్యలను పరస్పరం ఒకచోటే చేరి చర్చించుకొని పరిష్కరించుకోవలసి ఉందనీ అన్నారు.

శ్రీ టి.గోపాలకృష్ణ మాట్లాడుతూ ఇతర దేశాలలో గ్రంథాలయాలను ఎలా పరిపోషిస్తున్నదీ వివరించి, మన దేశములోకూడా గ్రంథాలయాలు ఆ విధముగా అభివృద్ధి చెందవలసి ఉన్నవనీ పేర్కొన్నారు.

డా॥ ఎస్. ఆర్. రంగనాధం తమ అంత్యోపన్యాసములో వక్తలను అభినందిస్తూ, ఇతర దేశాలలో గ్రంథాలయాలకున్న సౌకర్యాలను, సౌలభ్యాలను ఊహించి, అవి మనకు లేవనుకోడము దేవేంద్ర లోకములో విహరించడములాంటిదనీ, మనదేశము, మన సంప్రదాయానుగుణముగా మన గ్రంథాలయాల రూపు దిద్దుకోవాలనీ, స్వాతంత్ర్యాత్పూర్వము బ్రిటిష్ పాలనలో గ్రంథాల యోద్యమ వ్యాప్తికి ఆటంకాలుండేవనీ, స్వాతంత్ర్యానంతరము మనకా అవరోధాలు పోయి, ప్రజాస్వామ్య ప్రభుత్వము గ్రంథాలయము చట్టముద్వారాలోకల్ లైబ్రరీ అధారిటీస్‌ను స్థాపించి ఎంతో కృషి చేస్తున్నదని పేర్కొన్నారు. రాబోయే కొంది సంవత్సరాలలో గ్రామ గ్రామములో గ్రంథాలయాలు విస్తరిల్లితే రాబోయేతరం వారికి ఎంతో లాభసాటిగా ఉండగలవని శ్రీ రంగనాధం ఆశాభావము వెలిబుచ్చారు.

ఫ్రాన్స్ - రష్యా రాయబార సంబంధాలు

అసాధ్య స్థాయికి చేరినట్లు ఫ్రెంచి విదేశాంగశాఖ ప్రకటన

ప్యారిస్, మార్చి 24

అల్జీరియా కాశ్మీరాలకు ప్రభుత్వాన్ని రష్యా పరిగణించడమువల్ల రష్యా ఫ్రాన్స్‌ల మధ్య రాయబార స్థాయి సంబంధాలు అసాధ్యమయ్యాయని ఫ్రెంచి విదేశాంగశాఖ నేడు ప్రకటన చేసింది.

మాస్కోలోని ఫ్రెంచి రాయబారిని సంప్రదింపులకై ఫ్రెంచి ప్రభుత్వం పిలిపించింది అలాగే ప్యారిసులోని రష్యా రాయబారినికూడా రష్యా ప్రభుత్వముతో నేరుగా సంప్రదించాల్సిందిగా కోరింది.

డచ్చి - ఇండొనీషియా చర్చల వైఫల్యం

తిరిగి తన ప్రతినిధుల్ని పంపరాదని సుకర్నో నిర్ణయం

జకార్తా, మార్చి 26

పశ్చిమ న్యూగినీ సమస్యపై డచ్చి, ఇండొనీషియా ప్రభుత్వ ప్రతినిధులమధ్య రహస్యంగా వాషింగ్టన్ సమీపంలో జరుగుతున్న సంప్రదింపులు దాదాపు విఫలించినట్లే అవగతమౌతున్నది.

వాషింగ్టన్‌కు యీ సంప్రదింపుల నిమిత్తం తన ప్రధాన ప్రతినిధి ఆదాం మల్లిక్‌ను తిరిగి పంపలేనని నేడు ఇండొనీషియా అధ్యక్షుడు సుకర్నో ప్రకటించాడు. వాషింగ్టన్ సంప్రదింపులు తమ తమ ప్రభుత్వాలతో ఆయా ప్రతినిధులు సమాలోచించే నిమిత్తం తాత్కాలికంగా వాయిదా పడిఉన్న సంగతి పాఠకులెరిగినదే.

పశ్చిమ ఇరియన్ విముక్తి ఉద్యమ వ్యవహారాల నిర్వహణాధిపతి మేజర్ జనరల్ అహమద్ జనీ నేడొక ప్రకటనచేస్తూ సెకండ్ ప్రతినిధి సోజోగ్రంద్ర మాగోరోను కూడా వాషింగ్టన్‌కు పంపరాదని ప్రెసిడెంట్ నిర్ణయించినట్లు తెలిపాడు. అయితే ఇక సంప్రదింపులను తాము త్రెంచివేసినట్లుకాదనీ ఏదైనా ఇక నిర్ణయించాల్సింది డచ్చి ప్రభుత్వమేనని కూడా అతడన్నాడు.

తూర్పు ఇండొనీషియా నగరం అంబోన్‌కు సాయుధ యుద్ధనౌకలు శతఘ్నిదళాలు, విమాన దళాలు చేర్పబడినట్లు గతరాత్రి తెలిసింది. ఇక్కడికి పశ్చిమ ఇరియన్ ప్రాంతం 200 మైళ్ళ దూరాన ఉంటుంది. ఏ క్షణంలోనైనా ప్రెసిడెంట్ ఉత్తర్వు ప్రకారం యుద్ధానికై నడవడానికి సంసిద్ధముగా ఉండాలని కూడా సైన్యాధిపతి తెలిపాడట.

ఈలోగా మరో వార్త ప్రకారం పశ్చిమ ఇరియన్ దక్షిణ తీరంలో ఒక ఇండొనీషియా నౌక చొచ్చుకు రావడానికి ప్రయత్నించగా డచ్చి విమానము నిరోధించినట్లు ప్రకటించబడింది.



నగర వార్తలు

దయానందసరస్వతీ గ్రంథాలయ నూతన కార్యవర్గం

దయానంద సరస్వతీ గ్రంథాలయము (చాదర్‌ఘాట్ హైదరాబాదు) 1962-63 ఎన్నికలు జరిగి ఈ దిగువ కార్యవర్గ సభ్యులు పరిగ్రహించబడినట్లు ఎన్నుకోబడిరి:

హితవరి రాష్ట్రమంత్రి మీర్ అహమద్ అలీఖాన్, అధ్యక్షులు జి. వి. కొండప్ప, ఉపాధ్యక్షులు టి శ్రీరాములు, కార్యదర్శి టి కృష్ణారావు, సహాయ కార్యదర్శి కె. కృష్ణారెడ్డి, కోశాధ్యక్షులు టి వి నరసింహులు. కార్యవర్గ సభ్యులు యస్. విశ్వనాథం, కె. ఎల్లారెడ్డి సి. ముత్యాలు, కె. దశరథ్ యస్ విఠల్, టి. రాములు (సువర్ణ), యస్. ఖాన్, టి. విశ్వనాథ్‌రావు.

రు. 6 కే
రిస్టువాచి!
15 జ్యూయల్సు రిస్టు వాచీలు 5 సం॥ పూచీ గలవి— వెయిస్ వద్దతిన రు. 8/-లకే వస్తుంది పోస్టేజి అదనం. ఇంగ్లీషులో పెద్ద అక్షరాల్లో మీ అడ్రసు వ్రాయండి:
SWISS WATCH Supplie
(G. P.) Faridabad, (Punjab.)



మార్చి 27, 28, 29 తేదీలు

సా॥ 2-30 గం॥

ప్రత్యేక మ్యాట్నీలు

కార్తవరాయని కథ

తా: ఎన్. టి. రామారావు, సావిత్రి, రమణారెడ్డి.

కమల్ టాకీస్ చాదర్ ఘాట్ ఫోన్: 5886.

5 వ సంయుక్త వారము

ఆర్. ఎస్. బి. ఫిల్మ్స్:

రంగోలి

తా: వైజయంతిమాల, కిషోర్ కుమార్, నజీర్ హుసేన్.

లిబర్టీ హైదరాబాద్ నేడు 3 ఆటలు: 3-30, 6-30, 9-30.

ప్రకాష్ (మంగళ్ హాట్) హైదరాబాద్

చిత్రాటాకీస్ - సికింద్రాబాద్ నేడు 3 ఆటలు: 6-30, 9 30.

—శ్రీ సినీ కార్పొరేషన్ విడుదల.

నేటి రాత్రి అన్నపూర్ణా వారి

వెలుగు నీడలు

తా॥ నాగేశ్వరరావు, సావిత్రి, రేలంగి, రంగారావు, గిరిజ, జగ్గయ్య.

రాజేశ్వర్ - సికింద్రాబాద్ ఆటలు: 6-00, 9-30.

నేటి రాత్రి నేటి రాత్రి

వాసు ఫిల్మ్స్ (మద్రాసు) వారి

"ఝూల"

తా॥ * వైజయంతిమాల * సునిల్ దత్ * ప్రాణ్

దర్శకత్వం: తె. శంకర్ సంగీతం: సలీల్ చౌదరి



నగరములో అధునాతన పద్ధతిలో నిర్మించిన థియేటర్

నారంగ్ (ఎయిర్ కండిషన్డు)

జాంబాగ్ రోడ్ (పుత్లిబౌలి) హైదరాబాద్ ఫోన్: 4776

ప్రవేశ రుసుము: 0-60, 1-30, 1-80, 2-50

ప్రతిరోజు 3 ఆటలు: 12-15, 3-30, 9-30

మరియు మోహన్ - ఖైరతాబాద్

ప్రకాష్ పిక్చర్స్ రిలీజ్

12 వ సంయుక్త వారం

జగపతి పిక్చర్స్:

ఆరాధన

కమల్ హైదరాబాద్ ప్యారడైజ్ సికింద్రాబాద్

ఆటలు: 6-00, 9-30 గం॥

మరియు లక్ష్మి — వరంగల్

—వాణి రిలీజ్

నేటి రాత్రి నేటి రాత్రి

దినేష్ ఫిల్మ్స్ వారి:

సామ్రాట్ పృథ్వీరాజ్

(రాణి సంయుక్త) తెలుగు

రహత్ మహల్ - ముషీరాబాద్

ఆటలు: 6-00, 9-30

ఇంకా మార్కండేయ వరంగల్ వెంకటలక్ష్మి ఖమ్మంమెట్టు

—పూర్ణా రిలీజ్

సమితిలోని భారతీయ అధికారి శ్రీ నారాయణన్ మృతి

జెనీవా, మార్చి 26

జెనీవా నిరాయుధీకరణ సమావేశములో పాల్గొంటున్న ఐక్య రాజ్య సమితి డిప్యూటీప్రతినిధి శ్రీ టి. జి. నారాయణన్ గతరాత్రి హృద్రోగం వల్ల మరణించారు.

శ్రీకృష్ణదేవరాయ ఆంధ్రభాషా నిలయ అధ్యక్షులు శ్రీ కోదాటి నారాయణరావు

కార్యదర్శి శ్రీ పోతుకూచి సాంబశివరావు

నగరంలో ద్రాక్షతోటల అభివృద్ధి

భారత ప్రధాన న్యాయమూర్తి సందర్శన

హైదరాబాదు, మార్చి 26

హైదరాబాదు నగరంలోను దాని పరిసరాలలోను ద్రాక్షతోటలను పెంచడానికి ముఖ్యంగా పేరు ప్రఖ్యాతులు పొందిన అనాబ్-ఇ-షాహీజాతిని అభివృద్ధి చేయుటకు అవకాశం కల్పించి తోడ్పడ్డ ఫలపుష్ప ఉత్పత్తి శాఖకు హైదరాబాద్ గ్రేప్ సొసైటీ తన కృతజ్ఞతలను తెలియచేసింది.

ఇక్కడకు 5 మైళ్ళ దూరంలో వున్న మన్సూర్ నగర్ లోని మాల్గాండ-మధువనానికి చెందిన ద్రాక్షతోటలను భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ బి. పి. సిన్హా నిన్న సందర్శించి అక్కడ వేయబడ్డ ద్రాక్షతోటల తీరుతెన్ను తిలకించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి, ఆంధ్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. చంద్రారెడ్డి, రాష్ట్రఆరోగ్యవైద్యశాఖ మంత్రి శ్రీ వై. శివరామప్రసాద్, స్టేట్ మంత్రి శ్రీయుత్ ఆర్. అప్పారావు హైకోర్టు న్యాయమూర్తులు, రాష్ట్ర అసెంబ్లీ కార్యదర్శి శ్రీ జి. వి. చౌదరి ప్రభృతులు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ బి. పి. సిన్హా వెంటవున్నారు. గ్రేప్ సొసైటీ అధ్యక్షులు శ్రీ మాలకొండారెడ్డి, శ్రీ శంకర్ పిళ్ళై అక్కడ పండిస్తున్న ద్రాక్షజాతులను హాట్ పెంపకాన్ని గురించి సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ కు తెలియజేస్తూ అనాబ్-ఇ-షాహీజాతి ద్రాక్షనుగురించి వివరించారు. ముఖ్య అతిథి ప్రభృతులు ద్రాక్షతోటలను చూచి ముగ్ధులయ్యారు.

దివ్యజ్ఞాన సమాజంలో శ్రీ బి. పి. సిన్హా ప్రసంగం

శ్రీ బి. పి. సిన్హా నిన్న హైద్రాబాదు హనుమాన్ టిక్కీలోని దివ్యజ్ఞాన సమాజ భవనంలో ప్రసంగిస్తూ దివ్యజ్ఞాన సూత్రాలు, ఆదర్శాలు లక్ష్యాలు ప్రజలలో విరివిగా ప్రచారం కావాలన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. సత్యము మతముకన్నా అత్యున్నతమైనదని దీని ని గమనించి ఉర్దూకవులు తమ రచనలలో సత్యాని కి యెక్కువ ప్రాముఖ్యమిచ్చి తద్వారా విశ్వమానవ సౌభ్రాతృత్వము విలువను యినుమడింపచేయుటకై కృషిచేయటంకద్దని ఆయన అన్నారు.

దివ్యజ్ఞాన సమాజం హైదరాబాదు శాఖ అధ్యక్షులు ఆచార్య శ్రీ మామిడి పూడి వెంకటరంగయ్య ముఖ్య అతిథికి స్వాగతం చెప్పారు. శ్రీ డి. డి. ఇటాలియా వందనసమర్పణ చేశారు.

"గ్రామలక్ష్మి" శిక్షణ శిబిరం

హైదరాబాద్, మార్చి 26

చేవెళ్ళ పంచాయతీ సమితిలోని పెద్ద మంగళారం గ్రామంలో ఈ నెల 16, 17 తేదీలలో "గ్రామలక్ష్మి" శిక్షణ శిబిరాన్ని నిర్వహించారు. ధర్మాదాయ శాఖా మంత్రిణి శ్రీమతి టి. ఎన్. సదాలక్ష్మి శిబిరాన్ని ప్రారంభించారు. అభివృద్ధి కార్యక్రమాలలో పురుషులతోపాటు పాల్గొనవలసిందిగా ఆమె మహిళలకు విజ్ఞప్తి చేశారు.

ప్రసూతి, శిశుపోషణ, కుటుంబ నియంత్రణ, మహిళా సంక్షేమకార్యకలాపాలపై చర్చలు జరిగాయి. కనకమామిడి, చండ్లాగర్, పెద్ద మంగళారం గ్రామాలకు చెందిన 45 మంది స్త్రీలు చర్చలలో పాల్గొన్నారు.

ముప్పది మంది మహిళా కార్యకర్తలు మార్చి 17 వ తేదీన హైద్రాబాదులోఉస్మాన్ సాగర్, గోల్కొండ కోట, పబ్లిక్ గార్డెన్, సాలార్ జంగ్ వస్తు ప్రదర్శనశాల, చార్ మినార్, మక్కామసీదు మొదలయిన ముఖ్య స్థలాలను సందర్శించారు.

నూనె ఖనిజ వాయువు కమిషన్ ఉద్యోగుల ఆశీర్వచనం

సూరత్, మార్చి 26

అంకలేశ్వర్ వద్ద పనిచేసే నూనె మరియు ఖనిజ వాయువు కమిషన్ ఉద్యోగులు దాదాపు 800 మంది తమ కోర్కెల కమిషన్ అధికారులు పూర్తి చేయనందుకు ఆశీర్వచన దినాన్ని జరిపారు.

మైసూర్ మంత్రివర్గ విస్తరణ

న్యూఢిల్లీ, మార్చి 26

మైసూరు ముఖ్యమంత్రి ఎస్. ఆర్. కాంతి నిన్న ప్రధాని నెహ్రూను కలసి మైసూర్ మంత్రివర్గవిస్తరణను గూర్చి చర్చించారు. నేడు గూడా మైసూర్ ముఖ్యమంత్రి ప్రధాని నెహ్రూను కలువగలరని ఆశింపబడుతున్నది.

కార్మిక సంఘాల నమోదు

హైదరాబాదు, మార్చి 26

గుంటూరు జిల్లా తాడేపల్లిలోని ముత్తవర్కర్ల యూనియన్ ను చ్రేడ్ యూనియన్ల చట్టం క్రింద నమోదు చేశారు. దీనికి శ్రీ బి. ఎల్. ఎన్. శాస్త్రి, శ్రీ ఎం. వెంకట రామానుజులుగార్లు వరుసగా అధ్యక్ష కార్యదర్శులు.

గుంటూరుజిల్లా కృష్ణా సిమెంట్ వర్క్స్ పోస్టుకు చెందిన మైసూరు రసాయనికపు ఎరువుల కంపెనీ జాతీయ కార్మిక సంఘాన్ని కూడా అదే చట్టం క్రింద నమోదు చేశారు. దీనికి శ్రీమతి మనోహరం అధ్యక్షురాలు. శ్రీ పి. సోమసుందర రామ్ కార్యదర్శి.

సిద్దిపేట తాలూకాలో విద్యుచ్ఛక్తి సరఫరా విస్తరణ

హైదరాబాదు, మార్చి 26

మెదక్ జిల్లా సిద్దిపేట తాలూకాలోని దుబక్, ఇంకా తొమ్మిది ఇతర గ్రామాలలో 15 పారిశ్రామికావసరాలకు, 886 వ్యవసాయఅవసరాలకు, 980 నివాస గృహాలకు, 212 వీధి దీపాలకు విద్యుచ్ఛక్తి సరఫరాను విస్తృతం చేసే ప్రతిపాదనను ఆంధ్రప్రదేశ్ [illegible] విద్యుచ్ఛక్తి సంఘం ఆమోదించింది. [illegible] రు రైరూ. 1,69,900 లను [illegible]

[illegible] ద్వేషం [illegible]

యూనైటెడ్ స్టేట్సుకు తివాచీల ఉన్ని

భారత దేశపు ఎగుమతుల తగ్గుదల

బొంబాయి, మార్చి 26

1960 లో యునైటెడ్ స్టేట్సుకు 5088 వేల పౌండ్ల తివాచీలకు పనికి వచ్చే ఉన్నిని భారతదేశం ఎగుమతి చేయగా 1961 లో ఇది 4128 వేల పౌండ్లకు తగ్గింది. పాకిస్థాన్ యునైటెడ్ స్టేట్సుకు 1960 లో తివాచీలకు పనికివచ్చే ఉన్నిని 11688 వేల పౌండ్లు ఎగుమతి చేయగా 1961 లో 14918 వేల పౌండ్ల ఎగుమతి చేసింది. భారతదేశపు ఎగుమతి పడిపోవుటకు గల కారణం ఇక్కడి ఉన్నిధర అధికంగా ఉండటమే.

విద్యుచ్ఛక్తి సరఫరా

తాడిపత్రి కొత్తుకులూరు గ్రామాలకు

హైదరాబాదు, మార్చి 26

అనంతపురం జిల్లా తాడిపత్రిలో ఒక వ్యవసాయ కేంద్రానికీ, 16 నివాస గృహాలకు విద్యుచ్ఛక్తిని సరఫరాచేయడానికి సంబంధించిన ప్రతిపాదనను విద్యుచ్ఛక్తి బోర్డు చీఫ్ ఇంజనీర్ ఆమోదించి ఇందుకు సంబంధించిన పనుల ఖర్చు క్రింద రు. 18,800 ల మొత్తాన్ని మంజూరు చేశారు.

తూర్పుగోదావరిజిల్లా రామచంద్రపురం తా॥ కొత్తుకులూరు గ్రామంలో నాలుగు వ్యవసాయకేంద్రాలకు విద్యుచ్ఛక్తి సరఫరా చేయడానికి సంబంధించిన ప్రతిపాదన కూడా చీఫ్ యింజనీరు ఆమోదించి ఇందుకుసంబంధించిన పనుల మొత్తంఖర్చుక్రింద రు. 23,000 లనూ, నిలవఖర్చుక్రింద రు. 22,800 లను మంజూరు చేశారు.

రాకపోకలు

మైసూరు ప్రభుత్వ ఉపమంత్రి శ్రీ మక్సూద్ అలీఖాన్ 27 వ తేదీ సా॥ 6-20 గంటలకు లీడర్ నుంచి హైదరాబాదువచ్చి రాత్రి 9 గంటలకు బెంగుళూరు వెడతారు.

కుటుంబనియంత్రణ

(మొదటి పేజీ తరువాయి)

విద్య శిక్షణకార్యక్రమాలు- రు. 88.54 కోట్లు. వ్యాధుల నిరోధం- రు. 70.08 కోట్లు. కుటుంబనియంత్రణ- రు. 8.27 కోట్లు. నీటి సరఫరా, పారిశుద్ధ్యం- రు. 10.50 కోట్లు. ఇతర పథకాలు రు 18 01 కోట్లు.

అంటు వ్యాధులు

జాతీయ మలేరియా నిర్మూలన కార్యక్రమానికి 1961-62 నాటికి మూడేళ్ళునిండి వాల్గవ సంవత్సరంలో ప్రవేశించింది 390 యూనిట్లలోనూ మందుచల్లే కార్యక్రమం కొనసాగింది మలేరియా నిర్మూలన కార్యక్రమం తొలిసారిగా పుదుచ్చేరికివిస్తరింపచేయబడింది.

మలేరియా కేసుల నిష్పత్తిలో మరింత తగ్గుదల ఏర్పడింది ఆస్పత్రులలోనూ డిస్పెన్సరీలలోనూ చికిత్సచేసే రకరకాల కేసులలో మలేరియా కేసుల శాతం 1961-62లో 0.6 వంతులకు తగ్గగా 1958-54లో 1 3 శాతానికి తగ్గింది.

లోదవ్యాధి నివారణ యూనిట్లు 1961-62 లో తమ కృషిని కొనసాగిస్తున్నాయి. ఈ కార్యక్రమం మొదలైనప్పటినుంచి 24 88 మిలియనుల మందిని పరీక్షించారు. 1962 లో ఈ కార్యక్రమం దేశవ్యాప్తంగా విస్తరింప చేయబడుతుంది

జాతీయ మశూచి నివారణ పథకానికి తృతీయ ప్రణాళికలో రు 688.98 లక్షలు కేటాయించారు. 1962 లో యీ కార్యక్రమం కూడా దేశవ్యాప్తంగా అమలు జరుపుతారు

సుఖవ్యాధులను అదుపులో పెట్టడానికి వివిధ రాష్ట్రాలలోనూ 19 1 మార్చి ఆఖరునాటికి 5 హెడ్ క్వార్టర్సు ఆస్పత్రులలోనూ. 91 జిల్లా చికిత్సా కేంద్రాలలోనూ, ప్రత్యేక శాఖలు నెలకొల్పారు. పంజాబులోని కులూ లోయలోనూ, హిమాచల ప్రదేశ్ లోనూ సుఖవ్యాధులు ఎక్కువగా వున్నాయి.

యాస్ వ్యాధి నిరోధకజట్లు ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్, ఒరిస్సా, మహారాష్ట్రాలలో పనిచేస్తున్నాయి. 1962 ఆఖరునాటికి ప్రాథమిక సర్వేలు ముగుస్తాయి.

బి.సి.జి. టీకాల ఉద్యమం సమీక్షా సంవత్సరంలో అన్ని రాష్ట్రాలలోనూ యూనియన్ ప్రాంతాలలోనూ అమలు జరిగింది. 1961 అక్టోబరు ఆఖరుకు 11 మిలియనుల మందిని పరీక్షించారు. 4 మిలియన్ల మందికి టీకాలు చేశారు. దీనితో ఇప్పటికి పరీక్షలు జరిపిన వారి మొత్తం సంఖ్య 174724911 కాగా టీకాలు వేయబడిన వారిసంఖ్య 61468998 గడ్డకట్టిన ఎండుటీకాల మందు తయారీ త్వరలోనే ప్రారంభమవుతుంది. భారత ప్రభుత్వం 60 చికిత్సా కేంద్రాలతోనం ఎక్కువే పరికరాలు అందచేయగా 56 క్షయచికిత్సా కేంద్రాలలో వాటిని నెలకొల్పడం జరిగింది. ప్రపంచ శిశు సంక్షేమ నిధి వారు 1962 మార్చి ఆఖరుకు 20 క్షయ కేంద్రాలకు ఎక్కువే యంత్రాలను ఇతర పరికరాలను సరఫరా చేయడానికి అంగీకరించారు. కుష్ఠువ్యాధి చికిత్సకు వివిధ రాష్ట్రాలలోనూ 4 చికిత్సా, పరిశోధనా కేంద్రాలు, 188 సహాయక కేంద్రాలూ నెలకొల్పబడ్డాయి.

వైద్య విద్య, శిక్షణ

తృతీయ ప్రణాళిక కాలములో 15 కొత్త వైద్యకళాశాలలను నెలకొల్పుతారు. ద్వితీయ ప్రణాళిక ఆఖరు నాటికి వైద్యకళాశాలల సంఖ్య 60 నుంచి 65 కు పెరిగింది. అందులో చేర్చుకునే విద్యార్థుల సంఖ్య 70.0. అఖిల భారత వైద్య విద్యా సంస్థలో 1961 లో అండర్ గ్రాడ్యుయేటు కోర్సుకు 49 మంది విద్యార్థులు (4 గురు విదేశీయులతో సహా) చేర్చుకోబడ్డారు. వివిధ శాఖలలో పోస్టు గ్రాడ్యుయేటు కోర్సులు కూడా ప్రవేశపెట్టారు. 128 మందిని వాటిలో చేర్చుకున్నారు. బోధనా సిబ్బంది పరిశోధనలు కూడా కొనసాగిస్తున్నారు.

ఢిల్లీలోని మౌలానా ఆజాద్ వైద్య కళాశాలలో ప్రవేశం లభించిన విద్యార్థులసంఖ్య 1961-62 విద్యా సంవత్సరంలో 100కు పెరిగింది. విద్యార్థినులకు రిజర్వుచేసిన సీట్లసంఖ్య 18 కి పెరిగింది. కళాశాల భవనాల నిర్మాణము కొనసాగుతోంది.

1961 సెప్టెంబరు ఆఖరుకు 2751 మంది విద్యార్థులు హెల్తువిజిటర్లశిక్షణ పూర్తిచేశారు. సహాయవర్కర్సు-మంత్రసానులతోర్సులో ఇప్పటికి 6572 మంది చేరారు. వారిలో 3288 మంది ఉత్తీర్ణులైనారు. దాయీలకు ఆధునిక పద్ధతులలో ఇచ్చేశిక్షణ తృతీయ ప్రణాళికాకాలంలో కూడా కొనసాగుతుంది. 1961 మార్చి వరకూ, 11,296 మంది దాయీలకు శిక్షణ ఇచ్చారు. 2029 మంది ఆరోగ్య సిబ్బందికి పునశ్చరణ శిక్షణ యిచ్చారు. 15 వైద్య విద్యా సంస్థలలో పోస్టుగ్రాడ్యుయేటు విద్యా సౌకర్యాలు కల్పించారు.

వైద్య పరిశోధనలు

సమీక్షా సంవత్సరములో భారత వైద్య పరిశోధనా మండలి అంటువ్యాధులు, పోషకాహారలోపమువల్ల కలిగిన వ్యాధులు, దేశీయ ఓషధులు మొదలయినవాటి పరిశోధనలకు అత్యధిక ప్రాధాన్యం ఇచ్చింది. ఇంకా అనేక పరిశోధనా పథకాలకు ఈ సంస్థ వైద్య సహాయం చేసింది.

పూనాలోని వైరస్ పరిశోధనా కేంద్రం శ్యాసనూరు అటవీ వ్యాధిని గురించిన పరిశోధనలు కొనసాగినూనే వుంది

వైద్య సహాయం

ఢిల్లీ, న్యూఢిల్లీలలో విశాల పద్ధతి ఆరోగ్య పథకం క్రింద 40 డిస్పెన్సరీలు పనిచేస్తున్నాయి. యీ డిస్పెన్సరీలకు మందులోసం, కుటుంబ నియంత్రణ కేంద్రాలకు సలహాలూ, యితర సహాయంకోసంవచ్చేవారిసంఖ్య నిరుటికన్నా యీ ఏడాది హెచ్చు. నిరుడు డిస్పెన్సరీలకు 47,88,920 మంది, కుటుంబ నియంత్రణ కేంద్రాలకు 23,808 మంది రాగా యీ ఏడాది డిస్పెన్సరీలకు 52,96,451 మంది, కుటుంబ నియంత్రణ కేంద్రాలకు 31,660 మంది వచ్చారు. సమీక్షా కాలంలో ఈ పథకం క్రింద రు. 89,60,900 వసూలు అయిందనీ ఖర్చు రు. 81,52,3 0 అనీ అంచనా.

అభివృద్ధి బ్లాకులలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల స్థాపనకు తృతీయ పంచవర్ష ప్రణాళికలో రూ. 16 68 కోట్లు కేటాయించారు.

ద్వితీయ పంచవర్షప్రణాళిక ఆఖరు నాటికి దేశములో 2688 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు స్థాపించారు. 1961-62లో 502 కేంద్రాలను పెంచాలని తలపెట్టగా, 1961 నవంబరు వెలాఖరుకు 258 కేంద్రాలు స్థాపించారు. 1962-63లోవివిధ రాష్ట్రాలలో దాదాపు 422 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు చేయబడతాయి.

మధ్యప్రదేశ్ శాసనసభ స్పీకర్ స్థానానికి ఇద్దరి పోటీ

భోపాల్, మార్చి 26

మధ్యప్రదేశ్ శాసనసభ స్పీకర్ పదవికి రేపు ఎన్నిక జరుగనున్నది. ఈ స్థానానికి కాంగ్రెస్ నిలిపే కుంజ్‌లాల్ దూబేకు పోటీగా ప్రతిపక్షాలు రామేశ్వర్ అగ్నిహోత్రునినిలుపుతున్నవి. ప్రతిపక్షాలకు కొందరు ఇండిపెండెంటు ఎంఎల్.ఎ.ల మద్దతు గూడా కలదు.

కుంజ్‌లాల్ దూబే క్రితం శాసనసభ స్పీకర్ గా పనిచేశాడు. ఇప్పటి వరకు స్పీకర్ ఎన్నికను ఏకగ్రీవంగా జరిపించడం సాంప్రదాయం. డిప్యూటీ స్పీకర్ ఎన్నికకై ఇంకా ఎట్టి తేదీ నిర్ణయింపబడలేదు.

యు. పి. స్పీకర్‌గా మదన్ మోహన్ వర్మ

ఏకగ్రీవంగా ఎన్నిక

లక్నో, మార్చి 26

యు. పి. శాసనసభ స్పీకర్ గా మదన్ మోహన్ వర్మ (కాం) ఏకగ్రీవముగా ఎన్నికయినారు.

స్పీకర్ స్థానానికి పోటి చేయదలచిన ఇండిపెండెంటుఅభ్యర్థి నెక్ రామ్ శర్మ తుదిక్షణంలో ప్రతిపక్ష వాయకుల సలహాపై పోటినుండి విరమించుకున్నాడు.

హష్మత్ పేటకు విద్యుచ్ఛక్తి సౌకర్యం

రాష్ట్రమంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డిచే ప్రారంభోత్సవం

హైదరాబాదు, మార్చి 26

హష్మత్ పేట గ్రామములో నిన్న రాత్రి రాష్ట్ర నీటి వనరులు విద్యుచ్ఛక్తి శాఖలమంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి విద్యుత్ సరఫరా కార్యక్రమానికి ప్రారంభోత్సవం చేస్తూ ఈ అవకాశాన్ని గ్రామీణులు సక్రమంగా వినియోగించుకోవలసిందని పలహారయిచ్చారు. ఈ సందర్భంలో జరిగిన సభకు శ్రీ వి. రామారావు ఎం ఎల్. ఏ. అధ్యక్షతవహిస్తూ హష్మత్ పేట గ్రామం అభివృద్ధి చెందటానికి యీ సౌకర్యం యెంతో దోహదకారిఅగునదన్నారు. పశ్చిమ తాలూకా కాంగ్రెసు కార్యదర్శి శ్రీ టి. లక్ష్మీ నారాయణ సందర్భ సమర్పణ చేశారు. విద్యుత్ సరఫరా కార్యక్రమం ప్రారంభోత్సవానికి ముందు స్థానిక అంజనేయ యువజన సంఘ అధ్యక్షులు శ్రీ పాండు జాతీయ పతాకాన్ని ప్రతిష్ఠించారు. కార్యక్రమానంతరం పంచవర్ష ప్రణాళికల ద్వారా గ్రామాభ్యున్నతికయి జరిగే కృషిని వివరించే చలనచిత్రం ప్రదర్శించబడినది.

భారతదేశానికి యు.ఎస్. నుండి రు. 256 కోట్లబుణం

ఒప్పందంపై సంతకాలు పూర్తి

న్యూఢిల్లీ, మార్చి 25

భారతదేశ అభివృద్ధి ప్రాజెక్టులకై రు. 256.8 కోట్లబుణాన్ని యునైటెడ్ స్టేట్సు ఇస్తున్నది. నేడు ఈ ఒప్పందంపై కేంద్ర ఆర్థిక మంత్రాంగ శాఖ కార్యదర్శి ఎల్. కె. ఝా యు. ఎస్. తరపున రాయబారి జాన్ కెన్నెత్ గాల్‌బ్రేత్ సంతకాలు చేశారు. యునైటెడ్ స్టేట్సు పెద్దమొత్తంగాఇచ్చే ఈఅప్పు శరావతి కాంబే బిండల్, అమ్లాన్, కాల్చార్ లాంటి జల విద్యుచ్ఛక్తి మరియు ధర్మల్ విద్యుచ్ఛక్తి ప్రాజెక్టులకై వినియోగించుకోబడుతుంది.

1960 మే నెలలోచేసుకున్న పి.ఎల్ 480 ఒప్పందం క్రింద యునైటెడ్ స్టేట్సు సరఫరాచేసే వ్యవసాయోత్పత్తుల అమ్మకంపైవచ్చే ద్రవ్యంతో ఈ అప్పు ఇవ్వబడుతున్నది.

కాలరీ వర్కర్లకై వేజ్ బోర్డు

న్యూఢిల్లీ, మార్చి 26

కాలరీ వర్కర్లకై వేతన నిర్ణాయక బోర్డు స్థాపనకు నిర్ణయం తీసుకోబడిందని రాజ్యసభలో ఎం. పి. భార్గవాకు కార్మికశాఖ ఉపమంత్రి అబిదలి తెలిపారు. ఇంకా వివరాలు పరిశీలింపబడుతున్నాయని నాలుగు అయిదు వారాలలో నిర్ణయం వెల్లడి చేయబడుతుందని గూడా వీరు సూచించారు

శ్రీ అయ్యంగార్ గవర్నర్‌గా నియమింపబడే అవకాశం?

న్యూఢిల్లి, మార్చి 26

కొత్త లోకసభలో శ్రీ అనంతశయనం అయ్యంగార్ సూచాయగా తెలిపారు. లాభివర్గాలు శ్రీ అయ్యంగార్ పదైవా రాష్ట్రానికిగవర్నర్‌గా నియమింపబడవచ్చునని తెలుపుతున్నాయి.

రెండవ లోకసభ కార్యకలాపాలకు సంబంధించిన ప్రదర్శనకు ప్రారంభోత్సవం చేస్తూ శ్రీ అయ్యంగార్ పార్లమెంటు సభ్యులు డిప్యూటీస్పీకర్ లోకసభ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

తంతి తపాలా శాఖ

ఆంధ్రా సర్కిల్

తంతి తపాలా శాఖ ముక్క ఆంధ్రాసర్కిల్ లోని వివిధ బ్రాంచీలలో (వేతనము రు. 110-4-150-5-175- ఇవి-6-205- ఇవి-7-240) క్లర్కులుగా గుమస్తావర్గపు నియామకమునకు 1962 జూన్ నెలలో వివిధ కేంద్రములలో పోటీపరీక్ష జరుపబడును. ఈపరీక్ష 1-7-1962కు 18 మరియు 21 సంవత్సరముల మధ్య వయస్సుగల అభ్యర్థులకు (నిమ్నజాతులు, కొండతరగతి అభ్యర్థుల విషయములో 26 సంవత్సరములు) గుర్తింపబడిన యూనివర్సిటీ లేక బోర్డు యొక్క మెట్రిక్యులేషన్ పరీక్ష ప్యాసయిన వారు దరఖాస్తు చేయవచ్చును. మెట్రిక్యులేషన్ పరీక్షకుహాజరయి దరఖాస్తులు అంగీకరించే ఆఖరుతేది 30-4-1962 లోపున ఫలితములు వెల్లడిచాకుండావుండి నిర్ణయించిన నిబంధనల తృప్తిపరచే అభ్యర్థులు కూడా దరఖాస్తు చేయవచ్చును. అట్టి అభ్యర్థులు తాత్కాలికపద్ధతిని ప్రవేశపెట్టబడినా 1-8-1962వరకు పరీక్షలో ప్యాసయినట్లు రుజువు పరచు పత్రమును డాఖలు పరచవలెను. దరఖాస్తు ఫారముతో పరీక్షవివరములు మరియు ఇతర వివరములను ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజి మరియు అన్ని ముఖ్యమైన పోస్టాఫీసులు మరియు డిపార్టుమెంటల్ సబ్‌పోస్టాఫీసులలో ప్రతి దరఖాస్తుఫారమునకు రు. 1/- నగదుచెల్లించి పొందవచ్చును. నిమ్నజాతులు, కొండతరగతులవారు 25 నయాపైసలు మాత్రమే చెల్లించవలెను.

నిర్ణీతఫారములోని దరఖాస్తులు మాత్రమే పరిశీలించబడును దరఖాస్తులు సమీపమునగల ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజి ద్వారా పోస్టుమాస్టర్ జనరల్, హైదరాబాద్‌కు అందజేయవలెను. పూర్తి చేసిన దరఖాస్తులు 25-4-1962 తరువాత ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజికి అందే యెడలఅట్టివిపరిశీలించబడవు.

DA-1622(18)/61

5 వ మహత్తర వారం

శ్రీ శ్రీనివాస్ వారి:

వైగర్ రాముడు

తా॥ ఎన్. టి. రామారావు, ఎస్. వి. రంగారావు, రేలంగి, రాజసులోచన, సంధ్య, గిరిజ.

జగత్ టాకీస్ - హైదరాబాద్ ఆటలు: 6-15, 9-30.

సెలెక్ట్ - బొల్లారం ఆటలు: 3-0, 6-15, 9-30.

—పూర్ణా విడుదల.

విజయవంతమైన 22 వ సంయుక్త వారం

డబ్బుకోసం మమకారాలని చంపుకొనే మహనీయులకు మంచి గుణపాఠం కలిగించగలిగిన చక్కని సంఘటనలతో కూడుకొన్న చిత్రం

అన్నపూర్ణా వారి

ఇద్దరు మిత్రులు

దీపక్ మహల్ హైదరాబాద్

రోజూ 2-30, 6-00, 9-30.

—నవయుగ

29-3-62 గురువారం మ॥ 12-0 నుండి

కృష్ణాలో ప్రారంభం

పృథ్వీ పిక్చర్స్ రూపలేఖ

తా: మహిపాల్, విజయచౌదరి, సుందర్, శామ్‌కుమార్, కృష్ణకుమారి, రాజ్‌దీప్.

దర్శకత్వం: మహమ్మద్ హుసేన్, సంగీతం: నౌషాద్.

కృష్ణ హైదరాబాద్. ప్రతిరోజు 4 ఆటలు: 12-0, 3-15, 6-30, 9-30.

మనోహర్ సికింద్రాబాద్. ప్రతిరోజు 3 ఆటలు: 3-30, 6-30, 9-30.

మరియు స్టేటు ఖైరతాబాద్.

తరువాత మార్కు: మార్కండేయ వరంగల్.

—విజయ విడుదల.

Edited Printed and Published by N. Narotham Reddy M. A. for the Golkonda Publication Ltd. Golkonda PrintingPress Hyderabad A.P.